teenmaardesk@gmail.com

RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...

తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 337 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | ఆదివారం | 27 ఏప్రిల్ 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.


## ముమ్మరంగా కొనసాగుతున్న ఆపరేషన్ కగార్

కర్రిగుట్టలే లక్ష్యంగా భద్రతా దళాల ఆపరేషన్

వెయ్యి మందికిపైగా సంచరిస్తున్నారని సమాచారం

అలర్ట్ అయిన భద్రతా దళాలకు కర్రిగుట్ట టార్గెట్


దాదాపు 5,500 మంది సైనికులతో భారీ కూంబింగ్



05

## ఉగ్రవాదుల దాడికి భారత్ గుణపాఠం

### సరిహద్దుల్లో కమ్ముకున్న యుద్ధ మేఘాలు



కయ్యానికి కాలు దువ్వుతోంన్న పాకిస్థాన్

ఏ క్షణమైనా యుద్ధం మొదలయ్యే అవకాశం ఉన్నట్లు సమాచారం

ఈ నేపథ్యంలో తెలుగు రాష్ట్రాలు సైతం అప్రమత్తం

14 ప్రాంతాలలో హైఅలర్ట్ ప్రకటించారని వార్తలు చక్కర్లు

తెలంగాణ ఫ్యాక్ట్ చెక్ విభాగం క్లారిటీ

ఇది తప్పుడు వార్త అని కొట్టిపారేసింది

ఎలాంటి అలర్ట్ పోలీసులు జారీ చేయలేదని స్పష్టం

02



# 1,213 ఎకరాల్లో బీఆర్ఎస్ రజతోత్సవ సభ

గులాబీ పార్టీ ఆవిర్భవించి 25 ఏండ్లు పూర్తి

వరంగల్‌లో భారీ బహిరంగ సభ

పార్కింగ్ కోసం 1,059 ఎకరాలను కేటాయింపు

500 మంది కూర్చునేలా గులాబీ రంగులతో వేదిక

పక్కనే కళాకారుల ఆటపాటలకు ప్రత్యేకంగా మరో స్టేజ్

దాదాపు 50 వేల వాహనాలు వస్తాయని అంచనా

ప్రజల కోసం లక్షకు పైగా కుర్చీల ఏర్పాటు



02

బీఆర్ఎస్ పార్టీ ఏర్పడి 25 ఏళ్లు నిండాయి. తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా 2001 ఏప్రిల్ 27న ఏర్పడింది. అయితే బీఆర్ఎస్ ఆవిర్భవించి 25 ఏండ్లు పూర్తి కావడంతో వరంగల్‌లో భారీ సభ నిర్వహిస్తున్నారు. వేలాదిగా జనం వస్తారని అంచనా వేశారు. అందుకు తగ్గట్టుగానే తాత్కాలిక వసతి సౌకర్యాలు ఏర్పాటు చేశారు.



## త్వరలో గిగ్, ప్లాట్ ఫాం వర్కర్లకు సామాజిక భద్రత

సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు

పర్యాటక, సాంస్కృతికశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

.. వివరాలు 2లో





## రాష్ట్రంలో రానున్న రెండు రోజుల్లో భిన్న వాతావరణం

అధిక ఎండలతో పాటు వర్షాలు కురిసే అవకాశం

ఈ మేరకు వాతావరణ శాఖ వెల్లడి

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 26 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో రానున్న రెండు రోజుల్లో భిన్న వాతావరణ పరిస్థితులు

మిగతా 2 లో

## 63 రోజుల ఎస్ఎల్బీసీ టన్నెల్ రెస్క్యూ ఆపరేషన్‌కు బ్రేక్

మూడు నెలల పాటు సహాయక చర్యలను నిలిపివేత

బయటకు వచ్చిన ఎక్స్‌కవేటర్లు

శిథిలాల తొలగింపు దాదాపు పూర్తి అయినట్లు సమాచారం

డేంజర్ జోన్‌లో తొలగించాల్సి ఉన్నట్లు అధికారులు వెల్లడి





02



## ఈ నెల 30 వరకు పాకిస్థాన్ వెళ్లిపోవాలి

లీవ్ ఇండియా పేరుతో ఇప్పటికే కొందరికి నోటీసులు

తెలంగాణలో మొత్తం 230 మంది పాకిస్థానీయులు

తెలంగాణ డీజీపీ జితేందర్ వెల్లడి

199 మందికి లాంగ్ టర్మ్, 31 మందికి షార్ట్ టర్మ్ వీసాలు

.. వివరాలు 2లో

### దేశవ్యాప్తంగా 47 ప్రదేశాలలో జరిగిన

## 15వ రోజ్‌గార్ మేళా

కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి మంత్రి అన్నపూర్ణా దేవి



న్యూ ఢిల్లీ, ఏప్రిల్ 26(తీన్మార్ న్యూస్): దేశవ్యాప్తంగా 47 ప్రదేశాలలో జరిగిన 15వ రోజ్‌గార్ మేళా, దేశవ్యాప్తంగా మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి మంత్రి అన్నపూర్ణా దేవి ఉద్ఘాటించారు. శనివారం న్యూఢిల్లీలో జరిగిన 15వ విడత రోజ్‌గార్ మేళా కింద నియామకమైన వారిని ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రభుత్వం మహిళలకు గరిష్ట ఉపాధి అవకాశాలు లభించేలా చూస్తోందని అన్నారు. ప్రభుత్వం మహిళా అభివృద్ధి నుండి మహిళల నేతృత్వంలోని అభివృద్ధికి

మిగతా 5 లో





## సమ్మిట్ చర్చలపై 44 అంశాలతో హైదరాబాద్ తీర్మానం విడుదల

ప్రభుత్వం చేపట్టిన మిషన్‌లో భాగస్వాములు కావాలి

భారత్ సమ్మిట్ వేదికగా ప్రపంచ దేశాలకు విజ్ఞప్తి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 26 (తీన్మార్ న్యూస్): సంక్షేమం, పెట్టుబడులు, ఉద్యోగావకాశాల కల్పన, పర్యావరణ సమతుల్యతను సాధిస్తూ ప్రజల జీవితాలను మెరుగుపరిచేందుకు ప్రజా ప్రభుత్వం చేపట్టిన మిషన్‌లో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారత్ సమ్మిట్ వేదికగా ప్రపంచ దేశాలకు విజ్ఞప్తి చేశారు. దేశంలోనే

మిగతా 2 లో

## ప్రజల భద్రతకు ఒక నోడల్ ఏజెన్సీ అవసరం

### హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్

ఎలక్ట్రికల్ సేఫ్టీ ఇన్ బిల్డింగ్స్ అనే అంశంపై సదస్సు

హైదరాబాద్, ఏప్రిల్ 26 (తీన్మార్ న్యూస్): ప్రజల భద్రతకు ఒక నోడల్ ఏజెన్సీ అవసరమని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అన్నారు. ఎలక్ట్రికల్ సేఫ్టీ ఇన్ బిల్డింగ్స్ అనే అంశంపై శనివారం హైడ్రా కార్యాలయంలో అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్, హైడ్రా

మిగతా 2 లో





## పదేళ్ల క్రితం నాటి పరిస్థితులు ఇప్పుడు లేవు

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వ్యాఖ్యలు

.. వివరాలు 2లో

## కేసీఆర్ ఏం మాట్లాడుతారోననే ఉత్సాహం కాంగ్రెస్ నాయకులకే ఎక్కువ

రాష్ట్ర ఆత్మగౌరవ బావుటా ఎగరేసిన ఘనత బీఆర్ఎస్దే

అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల కోసం పనిచేశాం

మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు



హైదరాబాద్, ఏప్రిల్ 26 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ఆత్మగౌరవ బావుటా ఎగరేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీదేనని, అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న ప్రజల కోసం కష్టపడి పని చేశామని మాజీ మంత్రి, సిద్దిపేట

మిగతా 5 లో



## రాహుల్ గాంధీపై ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శలు

తెలంగాణ ప్రజలను మోసం చేశారంటూ మండిపాటు

ఎన్నికల గాంధీకి స్వాగతం అంటూ ఎద్దేవా

హైదరాబాద్, ఏప్రిల్ 26 (తీన్మార్ న్యూస్): భారత్ సమ్మిట్ లో పాల్గొనేందుకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ హైదరాబాద్ కు శనివారం వస్తున్న నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శలు గుప్పించారు. మోసపూరిత హామీలు, అబద్ధపు వాగ్దానాలతో తెలంగాణ ప్రజలను నిండా ముంచి దారితప్పి తెలంగాణకు వస్తున్న ఎన్నికల గాంధీకి

మిగతా 2 లో

# 1,213 ఎకరాల్లో "బీఆర్ఎస్" రజతోత్సవ సభ

హన్మకొండ, ఏప్రిల్ 26 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ పార్టీ ఏర్పడి 25 ఏళ్లు నిండాయి. తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా 2001 ఏప్రిల్ 27న ఏర్పడింది. అయితే బీఆర్ఎస్ ఆవిర్భవించి 25 ఏండ్లు పూర్తి కావడంతో వరంగల్‌లో భారీ సభ నిర్వహిస్తున్నారు. వేలాదిగా జనం వస్తారని అంచనా వేశారు. అందుకు తగ్గట్టుగానే తాత్కాలిక వసతి సౌకర్యాలు ఏర్పాటు చేశారు. హన్మకొండ జిల్లా ఎల్కతుర్తిలో 1,213 ఎకరాల్లో రజతోత్సవ సభ నిర్వహిస్తున్నారు. 500 మంది కూర్చునేలా గులాబీ రంగులతో వేదికను తీర్చిదిద్దారు. వేదిక పక్కనే కళాకారుల ఆట -పాట కోసం ప్రత్యేకంగా మరో స్టేజ్‌ను ఏర్పాటు చేశారు. ఇక ఎల్కతుర్తికి వచ్చే అన్ని రోడ్డు మార్గాల్లో చెత్తను, ముళ్ళచెట్లను తొలగించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేశారు. ప్రతి రోడ్డుకు ఇరువైపులా మొరం పోసి చదును చేశారు. ఇక సభకోసం రాష్ట్రంలోని నలుమూలల నుంచి దాదాపు 50 వేల వాహనాల వస్తాయని అంచనా వేస్తున్నారు. పార్కింగ్ కోసం 1,059 ఎకరాలను కేటాయించారు. సభకు వచ్చే ప్రజల కోసం లక్షకు పైగా కుర్చీలను ఏర్పాటు వేశారు. కేసీఆర్ అందరికీ స్పష్టంగా కనిపించేలా 20/50 సైజుతో కూడిన 23 ఎల్ఈడీ భారీ స్క్రీన్లు, భారీ సౌండ్ సిస్టంను చుట్టుపక్కల ఏర్పాటుచేశారు.




**1,213 ఎకరాల్లో రజతోత్సవ సభ ఏర్పాట్లు**

**సభ ప్రాంగణం యొక్క ప్రత్యేకతలు**

- 154 ఎకరాల్లో మహాసభ ప్రాంగణం
- 500 మంది కూర్చునేలా ప్రధాన వేదిక
- 1,059 ఎకరాల్లో పార్కింగ్ ఏర్పాట్లు
- 10 లక్షల వాటర్ బాటిళ్లు
- 16 లక్షల మజ్జిగ ప్యాకెట్లు
- వివిధ రూట్లలో 6 అంబులెన్స్‌లు
- పరిసరాల్లో 12 వైద్య శిబిరాలు
- 1,200 తాత్కాలిక మరుగు దొడ్లు
- పార్కింగ్ నిర్వహణకు 2,000 మంది వాలంటీర్లు






# ఉగ్రవాదుల దాడికి భారత్ గుణపాఠం



తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 26 (తీన్మార్ న్యూస్): కశ్మీర్‌లోని పహల్గామ్ దాడి ఘటన దేశవ్యాప్తంగా సంచలనం రేపిన సంగతి తెలిసిందే. ప్రశాంతంగా ఉన్న కశ్మీర్‌లో ఉగ్రవాదులు రక్తపాతం సృష్టించారు. ఈ దాడికి గుణపాఠం చెప్పేందుకు భారత్ సిద్ధమౌతోంది. దీంతో సరిహద్దుల్లో యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. పాకిస్థాన్ సైతం కయ్యానికి కాలు దువ్వుతోంది. కాబట్టి ఏ క్షణమైనా యుద్ధం మొదలయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇక పహల్గామ్ దాడి నేపథ్యంలో తెలుగు రాష్ట్రాలు సైతం అప్రమత్తం అయ్యాయని 14 ప్రాంతాలను పోలీసులు హైఅలర్ట్ జోన్లుగా పోలీసులు ప్రకటించారని కొన్ని వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. దీనిపై తెలంగాణ ఫ్యాక్ట్ చెక్ విభాగం క్లారిటీ ఇచ్చింది. ఇది తప్పుడు వార్త అని కొట్టిపారేసింది. ఎలాంటి అలర్ట్ పోలీసులు జారీ చేయలేదని స్పష్టం చేసింది. పోలీసులు కేవలం ముందు జాగ్రత్తగా బహిరంగ ప్రదేశాల్లో నిఘా పెంచారని తెలిపింది. ఏదైనా భద్రతా ఏర్పాట్లకు సంబంధిన ప్రకటన అయితే డీజీపీ ఆఫీసు నుండి అధికారిక ప్రకటన వెలువడుతుందని స్పష్టం చేసింది.

# 63 రోజుల ఎస్ఎల్బీసీ టన్నెల్ రెస్క్యూ ఆపరేషన్‌కు బ్రేక్

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 26 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా మారిన ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదంలో 8 మంది గల్లంతవ్వగా వారి కోసం రాష్ట్ర ప్రభుత్వం రెస్క్యూ ఆపరేషన్ కొనసాగిస్తున్న విషయం తెలిసిందే. అయితే వారిలో ఇద్దరి మృతదేహాలను రెస్క్యూ సిబ్బంది వెలికితీయగా మరో ఆరుగురి కోసం తవ్వకాలు జరుపుతున్నారు. దాదాపు 63 రోజుల పాటు కొనసాగిన ఈ రెస్క్యూ ఆపరేషన్‌కు శనివారం బ్రేక్ పడింది. దీంతో టన్నెల్‌లో నిర్విరామంగా వర్క్ చేసిన ఎక్స్‌కవేటర్లు బయటకు వచ్చాయి. ఈ రెస్క్యూలో శిథిలాల తొలగింపు దాదాపు పూర్తి అయినట్లు సమాచారం. కేవలం డేంజర్ జోన్‌లో మాత్రమే శిథిలాలను తొలగించాల్సి ఉన్నట్లు అధికారులు తెలిపారు. సాంకేతిక కమిటీ సూచనల మేరకు మూడు నెలల పాటు ఈ సహాయక చర్యలను నిలిపివేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని కొనసాగిస్తున్న ఈ ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రాజెక్టులో ఫిబ్రవరి 22న ప్రమాదం చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. శ్రీశైలం ఎడమగట్టు కాలువ సొరంగంలో కొనసాగుతున్న సహాయక చర్యలను తాత్కాలికంగా నిలుపుదల చేయాలని సాంకేతిక కమిటీ నిర్ణయించింది. సొరంగంలోని ఇన్‌లెట్ వైపు నుంచి 13.6 కి.మీ తర్వాత ముందుకెళ్లడం ఏమాత్రం సురక్షితం కాదని కమిటీ అభిప్రాయపడింది. దీంతో గురువారం జలసౌధలో సాంకేతిక కమిటీ సమావేశం రెవెన్యూ శాఖ (విపత్తులు) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్విందకుమార్ అధ్యక్షతన జరిగింది. దీనికి ఫైర్ సర్వీసెస్ డీజీ నాగిరెడ్డి, నీటిపారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్‌తో పాటు ఏపీలోని ఎన్‌డీఆర్ఎఫ్ పదో బెటాలియన్ కమాండెంట్, నేషనల్ జియోఫిజికల్ పరిశోధనా సంస్థ డైరెక్టర్, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా డిప్యూటీ డైరెక్టర్, నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ భూశాస్త్రవేత్త, బార్డర్ రోడ్ ఆర్గనైజేషన్ (బీఆర్వో) సంస్థ నుంచి టన్నెల్ నిపుణులు పరీక్షిత్ మెహ్రా హాజరయ్యారై ఈ నిర్ణయం తీసుకున్నారు.

# త్వరలో గిగ్, ప్లాట్ ఫాం వర్కర్లకు సామాజిక భద్రత

హైదరాబాద్, ఏప్రిల్ 26 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో పనిచేస్తున్న గిగ్, ప్లాట్ ఫాం వర్కర్లకు సంక్షేమం, సామాజిక భద్రత, బీమా తదితర సదుపాయాలు కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం త్వరలోనే నూతన చట్టాన్ని తీసుకురాబోతుందని, దేశానికే ఆదర్శంగా ఉండేలా దీన్ని తీర్చిదిద్దుతున్నామని పర్యాటక, సాంస్కృతికశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శనివారం హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో జరుగుతోన్న భారత్ సమ్మిట్ -2025లో తెలంగాణ గిగ్ వర్కర్ల ముసాయిదా బిల్లుపై చర్చా గోష్టి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరయ్యారు. గిగ్ వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలు, సామాజిక భద్రత, కనీస వేతనాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ ఫుడ్ డెలివరీ, క్యాబ్ సర్వీస్, నిత్యావసర సరుకుల రవాణా, అర్బన్ క్లాప్ వంటి సేవలతో మన నిత్య జీవితంలో భాగమైయ్యాయని అన్నారు. భారత్ జోడో యాత్రలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో పర్యటించిన సందర్భంలో గిగ్ వర్కర్ల సాధికారత, సామాజిక భద్రత కోసం చర్యలు తీసుకుంటామని రాహుల్ గాంధీ మాట ఇచ్చారని గుర్తుచేశారు. ఇచ్చిన మాటకు కట్టుబడి సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం గిగ్ వర్కర్ల సంక్షేమం కోసం ముసాయిదా బిల్లును రూపొందించిందని తెలిపారు. రాజస్థాన్, కర్ణాటక రాష్ట్రాలను ఆదర్శంగా తీసుకొని వాటి కంటే ఉత్తమమైన విధానాన్ని తీసుకువస్తున్నామని చెప్పారు. ముసాయిదా బిల్లును పబ్లిక్ డొమైన్‌లో పెట్టి విస్తృత స్థాయిలో ప్రజాభిప్రాయ సేకరణ చేస్తున్నామని వివరించారు. ముసాయిదా బిల్లుపై కార్మిక శాఖ స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ప్రభుత్వం రూపొందించిన ముసాయిదా బిల్లు అద్భుతంగా ఉందని దేశీయ, అంతర్జాతీయ ప్రతినిధులు అభినందించారు. రాజస్థాన్, కర్ణాటక రాష్ట్రాల కంటే మెరుగ్గా ఉందని అభిప్రాయపడ్డారు. ముసాయిదాపై పలు సూచనలు చేశారు.

# ఈ నెల 30 వరకు పాకిస్థాన్ వెళ్లిపోవాలి

హైదరాబాద్, ఏప్రిల్ 26 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో మొత్తం 230 మంది పాకిస్థానీయులు ఉన్నారని డీజీపీ జితేందర్ తెలిపారు. వీరిలో 199 మందికి లాంగ్ టర్మ్ వీసాలు ఉన్నాయని చెప్పారు. కేంద్ర హెూంశాఖ ఆదేశాలతో లాంగ్ టర్మ్ వీసాలు ఉన్నవారి జోలికి వెళ్లడం లేదని, మిగిలిన 31 మందికి షార్ట్ టర్మ్ వీసాలు ఉన్నాయని చెప్పారు. షార్ట్ టర్మ్ వీసాలు ఉన్నవారిని గుర్తిస్తున్నామని వారు ఈ నెల 30 వరకు అటల్ బోర్డర్ నుండి తిరిగి పాకిస్థాన్ వెళ్లిపోవాలని చెప్పారు. లీవ్ ఇండియా పేరుతో ఇప్పటికే కొందరికి నోటీసులు ఇచ్చామని చెప్పారు. హెల్త్ బేస్ పై వీసాలు తీసుకున్నవారికి ఈ నెల 29వ తేదీ వరకు ఉండేందుకు సమయం ఉందని తెలిపారు. మిగిలిన వారు ఈరోజు వెళ్లిపోవాలని చెప్పారు. షార్ట్ టర్మ్ వీసాలతో వచ్చి తిరిగి వెళ్లని వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇమిగ్రేషన్ అధికారులతో కలిసి జాయింట్ ఆపరేషన్ నిర్వహిస్తామని అన్నారు. అంతేకాకుండా కర్రెగుట్టలో మావోయిస్టులపై జరుగుతున్న ఎన్‌కౌంటర్‌లో తెలంగాణ పోలీసులు పాల్గొనలేదని స్పష్టం చేశారు.

# రాహుల్ గాంధీపై ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శలు

స్వాగతం అంటూ ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజలు సోనియాగాంధీ, మీ సోదరి ప్రియాంకా గాంధీతో పాటు మిమ్మల్ని నమ్మి అధికారమిస్తే ఉమ్మడి రాష్ట్రంలో కన్నా తీవ్ర నిర్బంధం, అణచివేతను బహుమతిగా ఇచ్చారని విమర్శించారు. ఎర్ర బుక్కు పట్టుకుని రాజ్యాంగాన్ని రక్షించాలంటూ దేశమంతా తిరిగే మీరు తెలంగాణలో మీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణలో మానవ హక్కులను మంటకలుపుతూ దమనకాండ కొనసాగిస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేస్తుంటే ఎందుకు మౌనంగా ఉన్నారు. మీ మౌనం దేనికి సంకేతం? అని నిలదీశారు.

**అరెస్టులు.. వేధింపులు.. బెదిరింపులు:**

మీ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ 16 నెలల పాలనలో తెలంగాణ ప్రజలను రాచిరంపాన పెట్టిందని హైడ్రా, మూసీ పేరుతో పేద ప్రజల మీదికి బుల్డోజర్లు పంపిందన్నారు. లగచర్ల బంజారా ఆడబిడ్డలపై అర్ధరాత్రి వేళ అఘాయిత్యాలకు ఒడిగట్టిందని సర్కారు దుశ్చర్యకు అడ్డంకిగా ఉన్నారని బంజారా యువతపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిందని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాగించిన ఈ రాక్షసకాండను జాతీయ మానవ హక్కుల కమిషన్ నిర్ధారించిందన్నారు. కరెంట్ పోయిందని సోషల్ మీడియాలో పోస్ట్ పెడితే అరెస్టులు, వేధింపులు, బెదిరింపులకు పాల్పడుతున్నదని ఆరోపించారు. హెచ్ సీయూలో పచ్చని అడవిని నాశనం చేస్తున్నారని నిరసనకు దిగితే విద్యార్థులపై లాఠీల మోతలు, అక్రమ కేసులు, అరెస్టులు చేశారని ఈ హైదరాబాద్ పర్యటనలో మీరు హెచ్‌సీయూను సందర్శించి లాఠీ దెబ్బలు తిన్న, వేధింపులకు గురైన విద్యార్థులను పరామర్శించాలన్నారు. బిహార్ లో విద్యార్థుల గోడు వినాలని వారి పక్షాన గళమెత్తిన మీరు తెలంగాణలో గ్రూప్ -1 అభ్యర్థుల ఆందోళనలపై ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు.

**ఆరు గ్యారంటీల పరిస్థితి ఏమిటి ?**

రుణమాఫీ చేస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని సగానికే పరిమితం చేశారని దేశానికి ఆదర్శంగా నిలిచిన రైతుబంధు పథకానికి తూట్లు పొడిచి ఆ పథకాన్ని నిర్వీర్యం చేశారని కవిత విమర్శించారు. అయినా మీ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎందుకు నిలదీయడం లేదన్నారు. కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం, మహిళలకు నెలకు రూ.2500, 18 ఏళ్లు నిండిన ఆడపిల్లలకు స్కూటీలు ఎప్పుడు ఇస్తారు? ఆరు గ్యారంటీలు, 420 హామీలను ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించారు.

# రాష్ట్రంలో రానున్న రెండు రోజుల్లో భిన్న వాతావరణం




మొదటి పేజీ తరువాయి

ఉండబోతున్నాయి. అధిక ఎండలతో పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. బంగాళాఖాతంలో కొనసాగు తున్న ఉపరితల ద్రోణి కారణంగా తెలంగాణలోని పలు ప్రాంతాల్లో శనివారం, ఆదివారం రెండు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. శనివారం తెలంగాణలోని పలు జిల్లాల్లో వర్షంతోపాటు ఉరుములు,మెరుపులు, ఈదురుగాలులు, పిడుగులు పడే అవకాశం ఉందని హెచ్చరించింది వాతావరణ శాఖ. గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని పలు జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది ఐఎండీ. పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడు, ఖమ్మం జిల్లాలకు ఐఎండీ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఈ జిల్లాలో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో పాటు పిడుగులు పడే అవకాశం ఉందని హెచ్చరించింది. మరోవైపు ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, మంచిర్యాల, కామారెడ్డి, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, యాదాద్రి భువనగిరి, మహబూబ్ నగర్ జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఈ జిల్లాల్లో గంటలకు 40నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. ఇక హైదరాబాద్ సిటీ, దాని చుట్టు పక్కన ప్రాంతాల్లో కూడా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. హైదరాబాద్, సంగారెడ్డి, వికారాబాద్, రంగారెడ్డి, యాదాద్రిభువనగిరి జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఈ జిల్లాలకు కూడా ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. గంటలకు 40నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో వర్షాలు కురుస్తాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ వాతావరణ శాఖ సూచించింది. మరోవైపు శనివారం అధికంగా ఎండలు ఉండే ఛాన్స్ ఉందని తెలిపింది. ముఖ్యంగా సంగారెడ్డి, వికారాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి, యాదాద్రి భువనగిరి, సిద్దిపేట, జనగాం, వరంగల్ జిల్లాలు మినహా అన్ని జిల్లాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అయ్యే అవకాశం ఆరెంజ్ అలెర్ట్ జారీచేసింది. సాయంత్రం వేళల్లో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. అలెర్ట్ జారీ చేసిన జిల్లాల్లో 40నుంచి 44 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అవుతాయని అంచనా వేసింది.

# పదేళ్ల క్రితం నాటి పరిస్థితులు ఇప్పుడు లేవు

హైదరాబాద్, ఏప్రిల్ 26 (తీన్మార్ న్యూస్): ప్రజాస్వామ్య రాజకీయాలు ప్రపంచవ్యాప్తంగా మారిపోయాయని పదేళ్ల క్రితం నాటి పరిస్థితులు ఇప్పుడు లేవంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. హెచ్ఐసీసీలో కొనసాగుతున్న భారత్ సమ్మిట్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పుడంతా మోడ్రన్ రాజకీయమేనని ఆధునిక సోషల్ మీడియాతో అంతా మారిపోయిందంటూ చెప్పుకొచ్చారు. శుక్రవారం ఇక్కడకు రావాల్సిన ఉన్నా కశ్మీర్‌కు వెళ్లడంతో రాలేకపోయాయన్నారు. పాతతరం రాజకీయం ఓ రకంగా అంతరించిపోయిందని ప్రతిపక్షాలను అణచివేసే కార్యక్రమాలు జరుగుతున్నాయని రాహుల్ విమర్శలు గుప్పించారు. భారత్ జోడో యాత్రలో 4 వేల కిలోమీటర్లు నడిచానన్నారు. మీడియా స్వేచ్ఛకు సంకెళ్లు వేశారు. వాదన వినిపించేందుకు కొత్త దారులు వెతుక్కోవాల్సి వస్తుంది. రాజకీయాల్లోకి కొత్త జనరేషన్ రావాలంటూ ఆయన పిలుపునిచ్చారు. విద్యా, వైద్యం తదితర అంశాలపై నూతన పాలసీలను రూపొందించుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు పాదయాత్ర చేశాను. దేశ పరిస్థితులను అర్థం చేసుకోవడానికి నా పాదయాత్ర ఎంతగానో ఉపయోగపడింది. విద్వేష రాజకీయాలను మార్చాలని అర్థం చేసుకున్నాను. ఎంతో మందిని కలిసిన తర్వాత చాలా విషయాలు తెలుసుకున్నాను. ఇండియాలో నూతన రాజకీయాలను నిర్మిద్దాం. అందరి ఆలోచనలు స్వీకరించి నూతన విధానాన్ని కొనసాగిద్దాం. పాదయాత్రలో ఒక వ్యక్తి వచ్చి ఐ లవ్ యూ అని చెప్పారు. ప్రేమ, ఆప్యాయతను ప్రజలతో పంచుకోవడం మొదలు పెట్టాను. పాదయాత్రలో అనేక మందిని కలిసిన తర్వాత విద్వేషపు బజారుల్లో ప్రేమ దుకాణాన్ని తెరిచానని స్లోగన్ తీసుకున్నాను అని రాహుల్ పేర్కొన్నారు.

**అన్ని వర్గాల ఆకాంక్షలను నెరవేర్చడమే లక్ష్యం: సీఎం రేవంత్**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ సమాజంలోని అన్ని వర్గాల ఆకాంక్షలను నెరవేర్చడమే తమ ప్రభుత్వం లక్ష్యమన్నారు. భారత్ సమ్మిట్‌లో ప్రసంగించడం గర్వంగా భావిస్తున్నా తెలంగాణకు ఎంతో గొప్ప చరిత్రతో పాటు ప్రత్యేక సంస్కృతి, సంప్రదాయాలు ఉన్నాయి. విద్యార్థులు, కార్మిక సంఘాలు, రైతులు, మహిళలు ఉద్యమానికి నాయకత్వం వహించారు. వారి పోరాటం వల్లే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని రేవంత్ అన్నారు.

# ప్రజల భద్రతకు ఒక నోడల్ ఏజెన్సీ అవసరం

మొదటి పేజీ తరువాయి



ఫైర్ విభాగం అదనపు సంచాలకులు పాపయ్య, ఎస్పీ సుదర్శన్, డిప్యూటీ కలెక్టర్ సుధ, ఆర్ఎఫ్‌వో జయప్రకాశ్, డీఎఫ్‌వోలు యజ్ఞనారాయణ, గౌతం, ఎస్ ఎఫ్‌వోలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రంగనాథ్ మాట్లాడుతూ ప్రజల భద్రతకు ప్రథమ ప్రాధాన్యాన్నివ్వాలని సూచించారు. ప్రమాదాల నివారణకు విద్యుత్, ఫైర్, ఇండస్ట్రీ ఇలా ఎవరికి వారు కాకుండా ఇందుకు ఉద్దేశించిన వ్యవస్థలన్నీ ఒక ప్లాట్‌ఫామ్ పైకి వచ్చి పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. విద్యుత్ వినియోగంలో ఉన్న లోపాలవల్లే ఎక్కువ అగ్ని ప్రమాదాలు జరుగుతున్నాయని, ఈ ప్రమాదాలను అరికట్టేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు అందరిలో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని తెలిపారు. అలాగే భద్రతకు సంబంధించి అన్ని జాగ్రత్తలు తీసుకున్నారో లేదో పరిశీలించడానికి సంబంధిత విభాగాలకు చెందిన నిపుణుల బృందంతో ఒక నోడల్ ఏజెన్సీని రూపొందించాలని హైడ్రా కమిషనర్ అభిప్రాయపడ్డారు. విద్యుత్ వైరింగ్, ఎర్తింగ్, నాణ్యమైన ఎలక్ట్రిక్ పరికరాలను వినియోగిస్తున్నారా లేదా? అనేది కూడా తనిఖీ చేయాల్సిన అవసరం ఉందన్నారు. పరిశ్రమలే కాకుండా అపార్టుమెంట్లు, కార్యాలయాలు, నివాసాలలో కూడా భద్రతా ప్రమాణాలు పాటించేలా ఈ నోడల్ ఏజెన్సీ చూడాలని వివరించారు. దుర్ఘటన జరిగిన తర్వాత పోస్టుమార్టం చేసేలా కాకుండా అందుకు ఆస్కారం లేని విధంగా చర్యలు తీసుకోవాలని, అందుకే ఈ సదస్సు పెట్టామని చెప్పారు. హైడ్రాకు చెందిన డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్సు విభాగం ఈ సమన్వయాన్ని తీసుకు రావాలని రంగనాథ్ సూచించారు.

# సమ్మిట్ చర్చలపై 44 అంశాలతో హైదరాబాద్ తీర్మానం విడుదల

మొదటి పేజీ తరువాయి

తెలంగాణను అగ్రస్థానంలో నిలపడానికి పారదర్శకమైన సంస్కరణలతో, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి ఇంకా ఎంతో చేయాల్సి ఉందని చెప్పారు. అందుకోసం "తెలంగాణ రైజింగ్" బ్రాండ్ అంబాసిడర్లుగా రాష్ట్ర గొప్పతనాన్ని, ప్రజల ఆకాంక్షలను ప్రపంచానికి చాటాలని సదస్సును ఉద్దేశించి కోరారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం సాధిస్తున్న ప్రగతిని, సంక్షేమ పథకాలను, సమగ్ర అభివృద్ధి లక్ష్యాలను వివరించారు. విద్యార్థులు, కార్మిక సంఘాలు, రైతులు, మహిళల నాయకత్వంలో దశాబ్దాల పాటు జరిగిన పోరాటాల ఫలితంగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడింది. మొదటి దశాబ్దంలో ప్రజల ఆకాంక్షలు నెరవేరకపోవడంతో ఏర్పడిన నిరాశను తొలగించడానికి ప్రజా ప్రభుత్వం ఆ వర్గాల ఆశలను నెరవేర్చే స్పష్టమైన లక్ష్యంతో పనిచేస్తోంది. ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యతనిచ్చింది. 20 వేల కోట్లతో 25 లక్షలకుపైగా రైతులకు రుణమాఫీ చేసి దేశ చరిత్రలోనే అతిపెద్ద రుణమాఫీ కార్యక్రమాన్ని అమలు చేశాం. సేద్యానికి 24 గంటల ఉచిత విద్యుత్‌తో పాటు రైతు భరోసా పథకం కింద ఎకరానికి రూ.12 వేలు పంట పెట్టుబడి సహాయం, భూమి లేని వ్యవసాయ కార్మికుల కుటుంబానికి కూడా రూ. 12 వేల మద్దతుని ప్రభుత్వం అందిస్తోంది. ధాన్యానికి కనీస మద్దతు ధరతో పాటు ప్రతి క్వింటాలుపై రూ.500 అదనపు బోనస్ అందిస్తూ రైతాంగానికి అండగా నిలుస్తూ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాం. యువతకు నైపుణ్యాలను అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీని స్థాపించాం. గతంలో ఉద్యోగ నియామకాలు లేని పరిస్థితిని సవరిస్తూ, ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాదిలోనే 60 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేశాం. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా 5 లక్షల మంది యువకులకు ఉపాధి అవకాశాలను కల్పించబోతున్నాం. దావోస్, అమెరికా, దక్షిణ కొరియా, జపాన్, సింగపూర్‌లలో పెట్టుబడి సమ్మిట్ల ద్వారా రాష్ట్రానికి రూ.2.5 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించాం. వీటి ద్వారా ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలను సృష్టిస్తున్నాం. తెలంగాణ వేగంగా పెరుగుతున్న ఆర్థిక వ్యవస్థ, అత్యధిక స్వంత పన్ను వసూళ్లు, జీసీసీలు, డేటా సెంటర్లు, ఎలక్ట్రిక్ వాహనాల రంగాల్లో అభివృద్ధితో పాటు దేశంలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలుపాలని ప్రయత్నిస్తున్నాం. తెలంగాణ సంస్కృతిలో మహిళలకు సమాన గౌరవం ఉండాలన్న లక్ష్యంతో ఉచిత రవాణా సౌకర్యం కల్పించాం. 200 యూనిట్ల ఉచిత గృహ విద్యుత్, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, రేషన్ ద్వారా సన్న బియ్యం అందిస్తున్నాం. ప్రభుత్వం రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాల్లో 67 లక్షల మంది సభ్యులను కోటికి పెంచడమే కాకుండా వారిని కోటీశ్వరులను చేయాలన్న లక్ష్యంతో పనిచేస్తోంది. అందులో భాగంగా మహిళలకు సోలార్ పవర్ ప్లాంట్లు, ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంకులు, మరియు ప్రీమియం రిటైల్ ఔట్‌లెట్లలో షాపులు, సోలార్ విద్యుత్ ఉత్పత్తి, బస్సులను కేటాయించడం వంటి అనేక చర్యలు చేపట్టాం. విద్య, ఆరోగ్యం ప్రాధాన్యతా రంగాలుగా ఎంచుకున్న ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద చికిత్సకయ్యే ఖర్చును రూ. 10 లక్షలకు పెంచడం, ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఇప్పటికే వెయ్యి కోట్ల ఆర్థిక సహాయాన్ని అందించాం. కాలుష్యం నుంచి హైదరాబాద్ నగరానికి విముక్తి కల్పించడానికి ప్రభుత్వం మూసీ పునరుజ్జీవ కార్యక్రమం చేపట్టింది. హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకు 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ నిర్మాణంతో పాటు రీజినల్ రింగ్ రోడ్డు, మెట్రో రైలు విస్తరణ ప్రాజెక్టులు చేపట్టడం జరిగింది. ఓబీసీ జనగణన చేసి దేశంలోనే తొలి రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. ఎస్సీ ఉప కులాల వర్గీకరణ పూర్తి చేయడంలో కూడా దేశంలోనే మొదటి రాష్ట్రం తెలంగాణయే. ప్రజల సమస్యలను నేరుగా విని పరిష్కరించడానికి పారదర్శకమైన పద్ధతిలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. గిగ్ వర్కర్ల సంక్షేమం కోసం సరికొత్త సంక్షేమ విధానాన్ని రూపొందిస్తున్నాం అని ముఖ్యమంత్రి వివరించారు. అనంతరం రెండు రోజుల పాటు జరిగిన సమ్మిట్ చర్చలపై 44 అంశాలతో కూడిన "హైదరాబాద్ తీర్మానం" విడుదల చేశారు.



## భూసార పరీక్ష పై అవగాహనా



ములుగు, ఏప్రిల్ 26 (తీన్మార్ న్యూస్): సేవా స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో భారతీయ నూనే గింజల పరిశోధన సంస్థ రాజేంద్రనగర్ హైదరాబాద్ వారి సహకారంతో భూసార పరీక్ష ఆవశ్యకత పై రైతులకు శిక్షణ మరియు అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గొల్లపెల్లి రత్నాకర్ ప్రాజెక్టు మేనేజర్ మాట్లాడుతూ నేల లో ఉండాల్సిన పోషకాలు సమపాళ్లలో ఉన్నప్పుడు పంటల సాగు లో పెట్టె పెట్టుబడులు తగ్గి మంచి దిగుబడులు పొందే అవకాశం ఉందని అన్నారు, రైతులు విధిగా తమ నేల పరీక్షలు జరిపి పోషక లోపాలు సరిచేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని చూచించారు, రైతు స్థాయిలో ప్రధాన పోషకాలు నత్రజని, పోటాష్, భాస్వరం, ఉదజని స్థాయి పై వివరించడం జరిగింది అలాగే కార్యక్రమంలో హాజరైన రైతులకు నేలను సారవంతంకు చేపట్టాల్సిన చర్యలు అనగా పశువుల ఎరువు, పచ్చిరొట్ట పైర్లు వేసి భూమిలో కలియదున్నడం, జీవన ఎరువులు, పంట మార్పిడి, చెరువు మట్టి వంటివి రైతులు తమ నేల సారవంతం చేయుటకు విధిగా పాటించడం వల్ల మొక్కలు ఆరోగ్యంగా పెరిగి ఆశించిన దిగుబడి పొందే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్,ములుగు, వెంకటాపూర్, తాడ్వాయి, గోవిందరావుపేట్ మరియు ఏటూరు నాగారం మండల వ్యవసాయ అధికారులు వ్యవసాయ విస్తీర్ణ అధికారులు మరియు 20 గ్రామాల నుంచి అభ్యుదయ రైతులు పాల్గొన్నారు. తదుపరి ఈ అభ్యుదయ రైతులకు భూసార పరీక్ష ఇట్లు కూడా ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది.

## భూ వివాదాల పరిష్కారానికి భూ భారతి చట్టం

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఏప్రిల్ 26 (తీన్మార్ న్యూస్): భూ వివాదాల పరిష్కారానికి భూ భారతి చట్టం ఉపయోగపడు తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం మహా ముత్తారం మండలం, బొర్ల గూడెం రైతు వేదికలో నిర్వహించిన భూ భారతి నూతన రెవెన్యూ చట్టం అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా నిర్వహించారు. ఈ సందర్భంగా భూ భారతి చట్టంలోని సెక్షన్లు, వాటి వివరాలను రైతులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ధరణిలో రికార్డుల నిర్వహణ లేదని, ఇప్పుడు భూ భారతి చట్టం ద్వారా రికార్డుల నిర్వహణ ఒక్కగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆధార్ కార్డు లాగా భూమి కలిగిన ప్రతి రైతుకు భూధార్ కార్డు జారీ చేయనున్నారని తెలిపారు. గతంలో ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే అప్పీల్ చేసేందుకు అవకాశం లేదని సివిల్ కోర్టు కు వెళ్లాల్సిన అవసరం ఉండేదని, కానీ భూ భారతి చట్టంలో రెండెంచల అప్పీల్ వ్యవస్థ ఉందని అన్నారు. ప్రతి అంశం భూ భారతి పోర్టల్ ఉంటుందని, ఎవరైనా వారి భూములకు సంబంధించిన వివరాలను పరిశీలించుకోవచ్చని తెలిపారు. భూమి హక్కుల రికార్డు నిర్వహణతో ఎవరు భూమికి యజమానో స్పష్టత ఉంటుందని వివరించారు. భూమి హక్కుల రికార్డులు భూ భారతి పోర్టల్ లో అందుబాటులో ఉంటాయని, ఎవరైనా భూ హక్కుల రికార్డు సర్టిఫైడ్ కాపీ కావాలంటే భూ భారతిలో ఉన్న ఫారంలో పది రూపాయల ఫీజు చెల్లించి దరఖాస్తు చేయాలని, తహసీల్దార్ సర్టిఫైడ్ కాపీ జారీచేస్తారని తెలిపారు. భూ రికార్డుల నిర్వహణ ఉండటం వల్ల భూ లెక్కలు పక్కాగా అమలు చేయబడతాయని సూచించారు. ఈ సందర్భంగా రైతులు అడిగిన సందేహాలు, సమస్యలకు ఆయన సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, మండల ప్రత్యేక అధికారి వేముకటేశ్వర్లు, తహసీల్దార్ అనిల్, ఎంపీడీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కెయూలో వేసవి సెలవులు రద్దు చేయాలి

### ఏభిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్



హనుమకొండ కేయు, ఏప్రిల్ 26 (తీన్మార్ న్యూస్): కాకతీయ యూనివర్సిటీలో అడ్మిషన్ పొంది చదువుతోపాటు వివిధ పోటీ పరీక్షలకోసం సిద్ధం అవుతున్న విద్యార్థులకు వేసవి సెలవులను ఇవ్వొద్దనీ ఏభిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కెయూ రిజిస్ట్రార్ రాంచంద్రం గారిని నీ కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అనంతరం ఏభిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీలో చదువుకుంటున్న విద్యార్థులు మరోపక్క పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న క్రమంలో వేసవి సెలవుల పేరుతో విద్యార్థులందరిని హాస్టల్స్ మెస్ బందు చేసి ఇండ్లల్లోకి పంపివ్వడంకోసమే మే ఒకటో తారీకు నుండి కెయూకీ సెలవులు ఇస్తున్నారని యూనివర్సిటీ అధికారులు సర్క్యులర్ విడుదల చేయడంతో పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న విద్యార్థులు తీవ్రఆవేదన వ్యక్తం చేస్తున్నారని మంద నరేష్ అన్నారు ఎక్కువ సంఖ్యలో యూనివర్సిటీలో ఎస్సి ఎస్టీ బీసీ విద్యార్థులే చదువుకోవడానికి వస్తున్నారని వేసవి సెలవులపేరుతో వారికీ అన్యాయం చేయొద్దని విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని కాకతీయ యూనివర్సిటీకీ అధికారులు విద్యార్థుల పక్షాన ఉండి సెలవులను రద్దు చేయకుంటే వీసీ ఆఫీస్ నీ ముట్టడిస్తాం అని యూనివర్సిటీ అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏభిఎస్ఎఫ్ కెయూ నాయకులు మాతంగి వినయ్ కొమ్ము మధు మేకల పీటర్ ఇప్ప భరత్ పోతురాజు ఉదయ్ రాజేష్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు

## ఉగ్ర దాడి మృతులకు నివాళులు

### ఏకశిలా కాలనీ అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమం



హనుమకొండ, ఏప్రిల్ 26 (తీన్మార్ న్యూస్): ఉగ్ర దాడి మృతులకు నివాళులు, 25 ఏప్రిల్ శుక్రవారం, 2025. సాయంత్రం హనుమకొండ జిల్లా ఏకశిలా హౌసింగ్ సొసైటీ కాలనీ కార్యాలయంలో (గణపతి ప్రాంగణం వెనుక వైపున) లో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జమ్ము కాశ్మీర్ పహిల్గామ్ లో ఉగ్ర దాడిలో 28 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో మృతులకు నివాళులు అర్పించడం జరిగింది. మృతులకు నివాళులు అర్పించడం కొరకై ఈ అత్యవసర సమావేశం ఏర్పాటు చేయబడినది. కాలనీ వాసులందరం పెద్ద సంఖ్యలో పాల్గొని నివాళులు అర్పించారు. ఏకశిలా కాలనీ అభివృద్ధి సంఘం, ఏకశిలా కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగగా కార్యక్రమంలో మాధుకర్ వెంకటేష్, రాజ రెడ్డి, రాఘవ రెడ్డి రాము, పి. సంజీవ రెడ్డి, మహేందర్ రెడ్డి, రమేష్ రెడ్డి, గోపాల్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, కాటే మధుసూదన్, మల్లికార్జున్, లక్ష్మణ్ బాబు, అజిత్ కుమార్ రెడ్డి, గోపు సుధాకర్, శ్రీనివాస రావు, మల్లా రెడ్డి, శ్రీనివాస రెడ్డి లు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంతో రైతులకు విస్తృత ప్రయోజనాలు





### అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ములుగు జిల్లా, ఏప్రిల్ 26 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన భూ భారతి' (ఆర్.ఓ.ఆర్) చట్టంతో రైతులకు విస్తృత ప్రయోజనాలు కలుగుతాయని, భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. శనివారం కన్నాయి గూడెం మండలకేంద్రంలోని రైతు

వైదిక లో భూభారతి నూతన చట్టంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పాల్గొని భూభారతి చట్టంపై, అందులో పొందుపర్చిన అంశాల గురించి కలెక్టర్ రైతులకు అవగాహన కల్పించారు. ఎలాంటి వివాదాలకు తావు లేకుండా రైతులకు సంబంధించిన భూములపై వారికి పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం అనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ ఈ నూతన ఆర్.ఓ.ఆర్ చట్టాన్ని తెచ్చిందని వివరించారు. భూమి హక్కుల భద్రత, భూ సమస్యల సత్వర పరిష్కారం, రైతుల మేలు కోసం చారిత్రక మార్పు దిశగా ఈ నూతన ఆర్ఓఆర్ చట్టం ఉపకరిస్తుందని, రైతుల భూములకు భరోసా కల్పిస్తుందని సూచించారు. భూ సమస్యలు కలిగిన రైతులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. పైలెట్ ప్రాజెక్టు కింద రాష్ట్రంలోని నాలుగు మండలాలలో దీనిని ఈ నెలాఖరు వరకు ప్రయోగాత్మకంగా అమలు చేస్తారని, క్షేత్రస్థాయిలో ప్రభుత్వం దృష్టికి వచ్చే ఇతర ఏవైనా అంశాలు, సమస్యలను కూడా పరిశీలించి ఈ చట్టంలో చేర్చడం జరుగుతుందని తెలిపారు. నిర్ణీత కాల వ్యవధిలోపు వాటిని పరిష్కరిస్తారని అన్నారు. తమకు న్యాయం జరగలేదని భావిస్తే రైతులు ఆర్డీఓకు, అనంతరం కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని, ల్యాండ్ ట్రిబ్యునల్ లో కూడా అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. ఈ చట్టం ప్రవేశపెట్టిన ఏడాది కాలం లోపు భూ సంబంధిత సమస్యలపై అర్జీలు పెట్టుకునే అవకాశం కల్పించారని వివరించారు. ఆన్లైన్లో భూ భారతి పోర్టల్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు. భూ సమస్యల పరిష్కారానికి రెండంచెల వ్యవస్థ ఉంటుందని, ఈ చట్టం ద్వారా రైతులకు వారి భూముల వివరాలతో కూడిన భూధార్ కార్డులను కేటాయిస్తారని తెలిపారు. భూ సమస్యలు తెలుసుకుని సులభతరంగా పరిష్కరించేందుకు భూభారతి చట్టం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. వ్యవసాయ భూములతో పాటు వ్యవసాయేతర, మిగితా అన్ని రకాల భూముల రికార్డులు రెవెన్యూ కార్యాలయంలో నమోదు అయి ఉంటాయని అన్నారు. ఇదివరకటి ధరణిలో రికార్డుల నిర్వహణ లేదని, ఇప్పుడు రికార్డుల నిర్వహణ ఉంటుందని, గతంలో ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే అప్పీల్ వ్యవస్థ లేదని సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని, ఇప్పుడు ఆర్డీఓ, కలెక్టర్, సీసీఎల్ఏ స్థాయిలలో అప్పీల్ వ్యవస్థ ఉందని, ప్రతి అంశం భూభారతి పోర్టల్ లో ఉంటుందని, ఎవరైనా వారి భూములకు సంబంధించిన వివరాలను పరిశీలించుకోవచ్చని తెలిపారు. సాదాబైనామా దరఖాస్తుల క్రమబద్ధీకరణకు సంబంధించి కూడా త్వరలోనే ప్రభుత్వం సమగ్ర మార్గదర్శకాలను జారీ చేయనుందని తెలిపారు. ఈ సందర్భంగా భూభారతి చట్టంలోని కీలక అంశాలైన భూ రికార్డులలో తప్పుల సవరణ, వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్, ఇతర మార్గాల ద్వారా వచ్చిన భూమికి మ్యుటేషన్, సాదా బైనామాల క్రమబద్ధీకరణ, పట్టాదారు పాసు పుస్తకాలు, అప్పీల్ వ్యవస్థ, రివిజన్ అధికారాలు, గ్రామ రెవెన్యూ రికార్డులు, రికార్డుల నకలు పొందడం ఎలా అనే అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం లభిస్తుందని అన్నారు. అనంతరం ఆయా అంశాలపై రైతులు వెలిబుచ్చిన సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. ఈ సదస్సులో తహసిల్దార్ వేణుగోపాల్, ఎంపిడిఓ అనిత, స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## పశువైద్యులకు గుర్తింపుగా ప్రపంచ పశువైద్య దినోత్సవం

### మూగజీవాలకు అసలైన నేస్తం






నల్గొండ జిల్లా, ఏప్రిల్ 26 (తీన్మార్ న్యూస్): నేడు నల్లగొండ జిల్లా పశు వైద్యులు ఘనంగా ఉదాదిత్య భవనంలో ఘనంగా ప్రపంచ పశు వైద్య దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ జి వి రమేష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది

**పశు ఆరోగ్యం -సమిష్టి గుంజీ కృషి**

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మాజీ డైరెక్టర్ డాక్టర్ వై తిరుపతయ్య పాల్గొన్నారు వారు మాట్లాడుతూ పశు వైద్యము మరియు పశువులలో వ్యాధుల నివారణ పై సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా పశుపాలకులకు మార్గదర్శకులుగా మూగజీవాల పాలిట ప్రాణదాతలుగా.. జీవవైవిధ్యంలో కీలక పాత్రపోషించే పశువైద్యుల సేవల గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే! మానవాళికి ప్రత్యక్షంగానే ఉపయోగపడే పశువుల ఆరోగ్యానికి పశువైద్యులు, పశువైద్యశాస్త్రవేత్తలు అందిస్తున్న బహుళ సేవలను మననం చేసుకునేందుకు ఏటా ఏప్రిల్ నెలలో చివరి శనివారాన్ని ప్రపంచ పశువైద్య దినోత్సవంగా జరపడం జరుగుతుందని తెలియజేశారు. అదేవిధంగా విశ్రాంతి జెడి రమేష్ మరియు నరసింహులు మరియు వెంకటేష్ నాయుడు మరియు డాక్టర్ యాదగిరి మాట్లాడుతూ

**పశుసంపదకు వైద్యులే బలం!**

రాష్ట్రంలో గ్రామీణ ప్రజల ముఖ్య జీవనాధారం వ్యవసాయం. దీంతోపాటు పశుపోషణ వారి మనుగడలో కీలకమైనది. పాడితో రైతులకు, ఇతర గొర్రెలు, మేకలు, పందుల మాంసం, కోళ్ల నుంచి గుడ్లు, మాంసం ఉత్పత్తితో పెంపకందారులకు ఆదాయం లభిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు మూడున్నర కోట్ల మూగజీవాలుండగా వీటికి పశువైద్య సిబ్బందే కొండంత అండగా నిలుస్తున్నారు. ఆసుపత్రుల్లో మందులు పంపిణీ చేయడంతో పాటు పశువుల పునరుత్పత్తికి కృత్రిమ గర్భధారణ, శస్త్రచికిత్సలు, వ్యాధి నిరోధక టీకాలు, సంచార వాహనాల ద్వారా పశువులకు ఇంటి వద్దే అత్యవసర వైద్య సేవలు అందిస్తున్నారు. పశువుల నుంచి సోకే జూనోటిక్ వ్యాధుల నివారణలో పశుపోషకులు ప్రధానపాత్ర పోషిస్తున్నారు. వ్యాధుల నిర్ధారణ, నివారణ, చికిత్స, అవగాహన, ప్రభుత్వ సహాయ పథకాలను పశుపోషకులకు అందిస్తూ, మూగ జీవాలను చీదరించుకోకుండా విశిష్ఠ సేవలు అందిస్తున్న పశువైద్యులను గౌరవించుకోవడం సముచితంగా ప్రపంచ పశువైద్య దినోత్సవాన్ని నిర్వహించనున్నారు అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు మరియు వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్స్ సహాయక సిబ్బంది, మినిస్టీరియల్ సిబ్బంది , పాల్గొన్నారు అదే విధంగా టీజీవో జిల్లా అధ్యక్షులు ఎం శ్రీనివాసులు మరియు ఫిషరీస్ ఎడి చరిత వెటర్నరీ సిబ్బంది అందరికీ ప్రపంచ పశు వైద్య దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు ప్రవేశపెట్టించాలి

### వెంటనే ఆమోదింపజేయాలని డిమాండ్ జిల్లా సమన్వయకర్త మండల పరశురాములు

వరంగల్, ఏప్రిల్ 26 (తీన్మార్ న్యూస్): వరంగల్ జిల్లా బీసీ ఇంటెలెక్చుల్స్ ఫోరమ్ వరంగల్ ఆధ్వర్యంలో శనివారం కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్ రెండవ గేట్ వద్ద, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టించాలని, వెంటనే ఆమోదింపజేయాలని చేస్తూ బీసీ విద్యార్థులతో కలిసి డిమాండ్ చేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఈ బిల్లు ఆమోదించి, 9వ షెడ్యూల్‌లో చేర్చాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ మేధావుల వేదిక వరంగల్ జిల్లా సమన్వయకర్త మండల పరశురాములు మాట్లాడుతూ దేశంలో బహుళభాగం జనాభా ఉన్న బీసీలకు ఇప్పటికీ రాజకీయ, ఆర్థిక, విద్యా రంగాల్లో వారి జనాభాకు అనుగుణమైన ప్రాతినిధ్యం లభించడం లేదు. ఇది న్యాయం కాదు. బీసీ సమాజ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. బీసీల హక్కులను పరిరక్షించేందుకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు తప్పనిసరి. దేశ అభివృద్ధిలో బీసీలు సైతం సమాన భాగస్వాములుగా ఉండేందుకు తగిన చర్యలు చేపట్టాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కాకతీయ విశ్వవిద్యాలయం పరిశోధకులు బూరా రమేశ్, ఎస్. సోమరాజ్, పి. ప్రవీణ్, జె. గౌతమ్, టి. మధు తదితరులు పాల్గొన్నారు.




## ఇందిరమ్మ ఇండ్ల విచారణ, నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

### రాజీవ్ యువ వికాస దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించాలి

### ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ ప్రక్రియను వేగవంతం చెయ్యాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్





మహబూబాబాద్ జిల్లా, ఏప్రిల్ 26 (తీన్మార్ న్యూస్): ఇందిరమ్మ ఇండ్ల సర్వే, నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల మండలాల ప్రత్యేక అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, హౌసింగ్ సంబంధిత అధికారులు, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి లతో కలిసి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకం ద్వారా నిరుపేదల సొంతింటి కలను నెరవేరుస్తోందని పేర్కొన్నారు. మోడల్ హౌస్ నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని, పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన గ్రామలలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. అలాగే బేస్మెంట్ కట్టడం పూర్తైన వాటికి సంబంధించి ఇంటి బేస్మెంట్ చిత్రాలను తీసి యాప్ లో నమోదు చేయాలని, తదుపరి నిర్మాణానికి రూ. లక్ష మంజూరు చేయాలని తెలిపారు. క్షేత్ర స్థాయిలో సర్వే పక్కా సమాచారం సేకరించాలని, అర్హులైన లబ్ధిదారులు లిస్ట్ సిద్ధం చేయాలని సూచించారు. వెరిఫికేషన్ ఫామ్ ఎలాంటి తప్పులు లేకుండా జాగ్రత్తగా పక్కా సమాచారం వ్రాయాలని అన్నారు. ఇందిరమ్మ కమిటీ ప్రకారం కేటాయించిన జాబితా కచ్చితంగా క్రాస్ చెక్ చేసుకోవాలని సూచించారు, క్షేత్రస్థాయిలో జరుగుతున్న సర్వేను ప్రత్యేక అధికారులు సూపర్వైజ్ చెయ్యాలని ప్రతీ రోజూ నివేదికలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా దరఖాస్తులను పరిశీలించి, యూనిట్స్ ప్రకారం వేరు వేరుగా సిద్ధం చేయాలని సూచించారు. ఎల్ఆర్ఎస్ క్రమబద్దీకరణ పొడిగించిన ప్రక్రియను వేగవంతం చేయాలనీ ఫీజు చెల్లించిన వారికి ప్రోసిడింగ్ కాపీలు మంజూరు చేయాలని, మిగిలిన వారికి స్వయంగా ఫోన్, చేసి పొడిగించిన ఎల్ఆర్ఎస్ పథకం సబ్సిడీని వినియోగించుకోనేల చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ పురుషోత్తం, గృహ నిర్మాణ పీడీ రాజయ్య, డీఆర్డిఓ పిడి మధుసూదన్ రాజు, డీసీఓ వెంకటేశ్వర్లు,బిసి వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, మండలాల ప్రత్యేక్య అధికారులు, సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జాన్ పాకలో ఎక్సయిస్ దాడులు.. ఇద్దరి అరెస్ట్

### పి. తాతాజీ, ఎక్సయిస్ సీఐ పరకాల





పరకాల, ఏప్రిల్ 26 (తీన్మార్ న్యూస్): హనుమకొండ జిల్లా పరకాల ఎక్సయిస్ స్టేషన్ పరిధిలోని గీసుకొండ మండలం జాన్ పాక లో శనివారం దాడులు నిర్వహించి గుడుంబా అమ్ముతున్న ఇద్దరిని అరెస్ట్ చేసి వారివద్దనుండి (25) లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకొని, గుడుంబా తయారీ కై నిల్వ ఉంచిన (300) లీటర్ల చక్కెర పానకం ను ధ్వంసం చేయడం జరిగింది. ఈ దాడులలో పాల్గొన్నవారు. ఈ కార్యక్రమంలోచి సీఐ పి.తాతాజీ, ఎస్ఐ వై. జ్యోతి సిబ్బంది శ్రీనివాస్, రవీందర్, విజయ్ కుమార్, పృథ్వీ,శ్రీనాథ్, ప్రశాంత్, సుమన్ లు పాల్గొన్నారు.

# హనుమకొండకు చేరుకున్న పరకాల ప్రభభండ్లు

## స్వాగతం పలికిన దాస్యం.. చల్లా..



పరకాల, ఏప్రిల్ 26 (తీన్మార్ న్యూస్): హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో నేడు (ఆదివారం) జరగబోయే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభకు పరకాల నియోజకవర్గం గీసుగొండ మరియు సంగెం మండలాల నుండి బయల్దేరిన ప్రభభండ్లు ఈ రోజు సాయంత్రం హనుమకొండకు చేరుకున్న తరుణంలో మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్ భాస్కర్, చల్లా ధర్మారెడ్డి స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి కొబ్బరికాయలు కొట్టు ఘన స్వాగత పలికారు. ఈ సందర్భంగా బండ్లను నడుపుతూ కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ రజతోత్సవాన్ని ప్రజలు తమ ఇంటి పండుగల జరుపుకుంటున్నారని, నేడు జరగబోయే మహాసభకు మా పార్టీ శ్రేణులతో పాటు ప్రజలు స్వచ్ఛందంగా తరులుతున్నారని తెలిపారు. నేటి సభతో కాంగ్రెస్ ప్రభుత్వ పతనం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. దేశ చరిత్రలో కనివిని ఎరుగని విధంగా బిఆర్ఎస్ సభ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# అర్హులైన ఇందిరమ్మ లబ్ధిదారులను ఎంపిక చేయండి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

### ఖానాపూర్, నర్సంపేటలలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే తీరును పరిశీలించిన కలెక్టర్



వరంగల్ జిల్లా, ఏప్రిల్ 26 (తీన్మార్ న్యూస్): అర్హులైన ఇందిరమ్మ లబ్ధిదారులను ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులు ఆదేశించారు. శనివారం వరంగల్ జిల్లా నర్సంపేట మునిసిపల్ పరిధిలో, ఖానాపూర్ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా కొనసాగుతున్న రెండో దఫా గృహాల నిర్మాణాల కోసం లబ్ధిదారులను గుర్తించే ప్రక్రియను పరిశీలించారు. ఇళ్ల నమోదు చేసిన సమాచారాన్ని (డేటా), భౌతికంగా పరిశీలించారు. ఇళ్ల కేటాయింపుకు అర్హులేనా కదా అన్న విషయాన్ని డేటా ఆధారం గా అధికారులను అడిగి తెలుసుకున్నారు. అధికారులు నిర్వహిస్తున్న సర్వే విధానాన్ని పరిశీలించారు. ప్రభుత్వ నిబంధల మేరకు అర్హుల గుర్తింపు అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతో జరగాలన్నారు. ఇందిరమ్మ కమిటీ ఆమోదించిన ప్రతి 200 ఇండ్లకు నియమించిన ప్రత్యేక అధికారి జాగ్రతతో ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని అన్నారు. ఇందిరమ్మ కమిటీలు అందించిన జాబితాలో ఎవరైనా అనర్హులు ఉంటే మంజూరు చేసే జాబితా నుంచి తొలగించాలని అధికారులకు సూచించారు. ఈనెల 30 వరకు అర్హతల పరిశీలన ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. భూమి విస్తీర్ణం 60 గజాలకు మించకూడదని అన్నారు. గతంలో బేస్మెంట్, పిల్లర్స్ కట్టిన వారు ఇందిరమ్మ పథకానికి అర్హులుకారనే విషయాన్ని గుర్తించాలనీ, ఇందిరమ్మ ఇళ్ల పథకం నకు ఎంపికైనవారు జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుండి ప్రొసీడింగ్స్ అందిన తర్వాతే నూతన ఇండ్ల నిర్మాణానికి ముగ్గులు పోసుకుని ప్రారంభించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, హౌసింగ్ ప్రాజెక్ట్ అధికారి గణపతి, నర్సంపేట మునిసిపల్ కమిషనర్ జోనా, ప్రత్యేక అధికారులు, వార్డ్ ఆఫీసర్లు, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఊర చెరువు శిఖాన్ని స్పోర్ట్స్ కాంప్లెక్స్‌గా అభివృద్ధి చేయాలి

### లేదా నిరుపేదలకి ఇళ్ల స్థలాల కోసం కేటాయించాలి

### స్పందించకపోతే అదే స్థలంలో ఇళ్ల స్థలాల పోరాటం చేస్తాం

### డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్



కాటారం, ఏప్రిల్ 26 (తీన్మార్ న్యూస్): ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్ మాట్లాడుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం సబ్ డివిజన్ కేంద్రంలో ఈ మధ్యకాలంలో ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రివర్యులు మాన్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు స్పోర్ట్స్ కాంప్లెక్స్ అభివృద్ధి పనుల నిమిత్తం కోటి రూపాయల నిధులను కాటారం సబ్ డివిజన్ కి కేటాయించి గ్రామపంచాయతీ కేంద్రంగా శిలాఫలకాన్ని ఆవిర్భవించడం జరిగింది. దీని దృష్టిలో పెట్టుకొని మంత్రి కాటారం కేంద్రంగా ఉన్నటువంటి ఊర చెరువు హద్దులు దాటిన తర్వాత ఖాళీగా ఉన్న శిఖం భూమిని స్పోర్ట్స్ కాంప్లెక్స్ కానీ మినీ స్టేడియంకు గాని నూతన గ్రంథాలయ ఏర్పాటు కానీ ఉపయోగించే విధంగా సంబంధిత అధికారులు దానిని స్వాధీనం చేసుకొని ప్రభుత్వ పని నిమిత్తం తాను ఉపయోగించే విధంగా చర్యలు తీసుకోవాలని ముఖ్యంగా మినీ స్టేడియం లేక కాటారం ప్రాంత యువకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దీనిని దృష్టిలో పెట్టుకొని కనీసం స్పోర్ట్స్ అరే నా కాంప్లెక్స్ ఉండాలనే సదుద్దేశంతోనే మంత్రి కోటి రూపాయల నిధిని కేటాయించారని మేము భావిస్తున్నామని దానికోసం కొంత స్థలాన్ని కేటాయించినట్టుగా వార్తలు వస్తున్నా పూర్తిస్థాయిగా దాన్ని నియమించినట్టుగా మేము భావించడం లేదని అందుకోసం నిధులు వృధా కాకుండా మినీ స్టేడియం కోసం ఇంతకుముందే గత ప్రభుత్వ హయాంలో కేటాయించిన 30 లక్షలు కానీ లేదా మంత్రిగారు కేటాయించిన కోటి రూపాయల నిధిని గాని ఆ స్థలంలో ఉపయోగించే విధంగా మంత్రి యంత్రాంగం స్థానిక ప్రజా ప్రతినిధులు దృష్టి సారించి యువకులకు గాని స్థానిక ప్రజలకు గాని ఏ ప్రభుత్వ పనికి ఉపయోగించబడిన పరిస్థితుల్లో స్థానికంగా రూమ్ రెంట్లు కట్టుకుంటూ ఉంటున్న నిరుపేద కుటుంబాలకు ఆ స్థలాన్ని కేటాయించాలని ఆయన సూచించారు లేని పక్షంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రజలను కూడా కట్టుకొని ఆ స్థలంలో పేద ప్రజలకు ఇళ్లస్థలాకే ఇళ్ల స్థలాల కేటాయింపు కోసం పోరాటాలకు సన్నద్ధమవుతామని ఆయన హెచ్చరించారు. తక్షణమే ఆ స్థలాన్ని ప్రభుత్వాధికారులు స్వాధీనం చేసుకొని దాని చుట్టూ పెన్షన్ ఏర్పాటు చేసి ఆ భూమిని ప్రభుత్వానికి ప్రజలకు ఉపయోగపడే విధంగా కాపాడే ప్రయత్నం చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేడిపల్లి సందీప్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఇసునం మహేందర్ మంతెన సుధాకర్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.


# కంపు కొడుతున్న కాటారం మసీదు వాడ

### మండలంలోని మసీదు వాడను పట్టించుకోని అధికారులు

### తక్షణమే చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్







కాటారం, ఏప్రిల్ 26 (తీన్మార్ న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని స్థానిక మసీదువాడలో గత కొద్దిరోజులుగా మురికి నీటితో మసీద్వాడా సమస్యల వలయంగా మారింది దీనివల్ల ప్రజలు అనారోగ్యాలకు గురై ప్రమాదం ఉందని కొద్ది రోజులుగా డ్రైనేజీలు సరిగా లేక మీరంతా ప్రజలు ఉంటున్న స్థావరాల మధ్యలో మురికి నీరు అంతా స్టోర్ అవ్వడం వల్ల ప్రజలంతా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని కానీ అధికారులు దానిమీద దృష్టి సారించడం లేదని రానున్న రోజులలో ప్రజలకి ఇది పెద్ద అనారోగ్యపు ఇబ్బందులను కూడబెడుతుందని ఈ మురికి నీటి కాలువలను చూస్తూ కూడా అధికారులు నిమ్మకు నేరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని తక్షణమే ప్రజల సమస్యను పట్టించుకోని మురికినీటితో వాడ కంపు వాసనతో నిండిపోయిందని ఈ సమస్యను పరిష్కరించాలని డ్రైనేజీల శాశ్వత పరిష్కారానికి శ్రీకారం చుట్టే విధంగా అధికారులు చర్యలు తీసుకొని ప్రజల ఆరోగ్యాలను కాపాడే విధంగా అధికారులు ప్రజాప్రతినిధులు చొరవ తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారూ.

# టిఆర్ఎస్ రజితోత్సవ సభలో ఉద్యమకారుల సంక్షేమ బోర్డుపై కేసిఆర్ ప్రకటించాలి



జగిత్యాల, ఏప్రిల్ 26 (తీన్మార్ న్యూస్): జగిత్యాల జిల్లా కేంద్రంలోని టఫ్ కార్యాలయంలో ఈరోజు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జగిత్యాల జిల్లా చైర్మన్ జవ్వాజి శంకర్ మాట్లాడుతూ 27న జరగబోయే టిఆర్ఎస్ రజితోత్సవ సభలో తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు గురించి తమ స్పష్టమైనటువంటి వైఖరి ప్రకటించాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జగిత్యాల జిల్లా చైర్మన్ జవ్వాజి శంకర్ డిమాండ్ చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం కోసం సబండ వర్గాలు తెలంగాణ రాష్ట్రం కొరకు తెలంగాణ ఉద్యమంలో తమ యొక్క విలువైనటువంటి సమయాన్ని కుటుంబాలను వదిలిపెట్టి తెలంగాణ రాష్ట్ర సాధన ధ్యేయంగా కొట్లాడే సందర్భంలో అనేకమైనటువంటి కేసులు నిర్బంధాలు ఎదుర్కొని తెలంగాణ రాష్ట్రం సిద్ధించేంతవరకు కొట్లాడినటువంటి చరిత్ర తెలంగాణ ఉద్యమకారులకు ఉంది 100కు 99% ఉద్యమకారులు టిఆర్ఎస్ నేతృత్వంలో జరిగినటువంటి కార్యక్రమాలలో పాల్గొని తమ పిలుపులను అందుకొని ఉద్యమం ఉధృత్వం చేస్తున్నటువంటి సందర్భంలో ఈ కేసులు నమోదు కావడం జరిగింది. తద్వారా తెలంగాణ ఉద్యమకారుల ఆర్థిక స్థితిగతులపై సామాజిక జీవితాలపై ఈ యొక్క ప్రభావం ఏర్పడింది. గత ఏడు సంవత్సరాలుగా అనేకమైనటువంటి పార్టీల అధ్యక్షులను కలిసి తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు కు మద్దతు ఇవ్వాలని తమ మేనిఫెస్టోలో తెలంగాణ ఉద్యమకారుల అంశం పొందుపరచాలని కోరడం జరిగింది. కానీ టిఆర్ఎస్ పార్టీ ఇప్పటివరకు తమ యొక్క వైఖరి తెలుపలేదు కాబట్టి ఇప్పుడైనా తమ సభలో తెలంగాణ ఉద్యమకారుల అంశాన్ని గమనించి తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు కు తమ వైఖరి ప్రకటించాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జగిత్యాల జిల్లా డిమాండ్ చేస్తుంది ఈ యొక్క కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షులు తన్నీర్ సత్యం రావు,వైస్ చైర్మన్ రాగుల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి భారతపు లింగారెడ్డి, అధికార ప్రతినిధి నచుపల్లి రెడ్డి నియోజకవర్గ కన్వీనర్ కొండ్ర ప్రేమ్ కుమార్, ఆర్గనైజింగ్ సీక్రెటరీ అరుముల్ల ఉమేందర్ పరకాల వేణు గోపాల్, తదితరులు పాల్గొన్నారు.


# ఆటో కార్మికుల పొట్టకొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం


### బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్

### బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ఆటో కార్మికుల ర్యాలీ

### స్వచ్ఛందంగా తరలిన 800 ఆటోలు

### బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుంచి సభకు వరకు వెళ్లిన ఆటోలు





హనుమకొండ, ఏప్రిల్ 26 (తీన్మార్ న్యూస్): దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికుల జీవితాలను ఆగం చేసింది. సంవత్సరానికి ఆటో కార్మికులకు 12000 వేల రూపాయలు ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి... కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికుల కుటుంబాలు రోడ్డున పడేలా చేశాయి. ఆటో కార్మికుల జీవోనోపాధి కరువై... వందలాది మంది ఆటో డ్రైవర్లు ఇప్పటికే ఆత్మహత్యలు చేసుకున్నారు కేసీఆర్ హయాంలో ఆటో కార్మికులకు టాక్స్ రద్దు చేయడం జరిగింది. ఆటో కార్మికులకు రుణాలు అందించడం జరిగింది. ఆటో కార్మికులకు లైసెన్స్‌లు ఇవ్వడం, కార్మిక శాఖ ద్వారా లబ్ధి జరిగేలా చూశాం. హనుమకొండ జిల్లాలో ఆటో కార్మికుల సంఘాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఆటో కార్మికుల ను బలోపేతం చేసేందుకు సహకార సంఘాన్ని సైతం ఏర్పాటు చేశాం. కరోనా సమయంలో చనిపోయిన ఆటో కార్మికులకు నగదు సాయం అందించడం జరిగింది. రజతోత్సవ సభకు స్వచ్ఛందంగా 800 ఆటో కార్మికులు తరలి వస్తున్నారు. ఇప్పటికే 100116 సభకు విరాళం అందించారు. కాగా పార్టీ కార్యాలయం నుంచి ఆటోలు ఎల్కతుర్తి వరకు వెళ్లాయి. ఆటోలో దాస్యం వినయ్ భాస్కర్ గారు ప్రయాణించారు. కార్యక్రమంలో ఆటో కార్మిక సంఘాల నాయకులు రవీందర్ రెడ్డి, సంజీవ్, అనిల్ కుమర్, శ్రీధర్ రెడ్డి, కుమార్, బాలు, జయరాం, స్వామి, సంజీవ్, బాబు, రమేష్, రవీందర్, రాజేందర్, గణేష్, సంతోష్, నాగరాజు, శరత్, సమీర్, సుదర్శన్, రవి, కిట్టు, శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో పంపిణీకి సిద్దంగా ఉన్న సభ్యత్వం కార్డులు

## కాళేశ్వరంలో కార్డులు అందజేసిన భాస్కరాచారి అందె





మంథని, ఏప్రిల్ 26 (తీన్మార్ న్యూస్): పెద్దపెల్లి పార్లమెంట్ లోని మంథని నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కార్డులు పంపిణీకి సిద్దంగా ఉన్నాయని పార్లమెంట్ ఉపాధ్యక్షులు అందె భాస్కరా చారి తెలిపారు. నియోజకవర్గం లోని అన్ని మండలాల అద్యక్షులు, కార్యదర్శులు, సీనియర్ నాయకులు పంపిణీ లో పాల్గొనాలని కోరారు. ఈ సందర్బంగా మహాదేవపూర్ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన కాళేశ్వరంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షురాలు పోటు సుశీలతో కలిసి క్రియాశీల సభ్యత్వ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అందె భాస్కరాచారి మాట్లాడుతూ రానున్న రోజుల్లో తెలంగాణ లో సైతం తెలుగుదేశం పార్టీ ఆద్వర్యంలో ప్రభూత్వం ఏర్పడుతుందని అన్నారు. కాశ్మీర్ లోని పహల్గామ్‌లో ఉగ్రవాదులు దాడిచేసి 26 మందిని పొట్టనబెట్టుకున్నారు ఈ దాడిని తెలుగుదేశం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. దేశం సుస్థిరంగా ముందుకెళ్లే సమయంలో అస్థిర పరిస్థితులు సృష్టించాలని దాడులకు తెగబడ్డారు. దీన్ని ప్రతి భారతీయుడు ఖండించాలి అని ఆయన పిలుపునిచ్చారు.

# భూ భారతి.. సమగ్ర చట్టం

## ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



జనగామ జిల్లా, ఏప్రిల్ 26 (తీన్మార్ న్యూస్): జనగామ పట్టణంలోని గాయత్రి గార్డెన్ లో భూ భారతి చట్టం పైన రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సదస్సుకు కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ హాజరై అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సు ను ప్రారంభించారు. ముందుగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా భూ భారతి చట్టం మీద రెవెన్యూ అధికారులు రైతులకు అవగాహన కల్పించారు. ఆ తర్వాత కొందరు రైతులు తమ సమస్య ల పరిష్కారం గురించి కలెక్టర్ ని అడగగా.. భూ భారతి ద్వారా.. వారి వారి సమస్య లను ఎలా పరిష్కరించ వచ్చో కలెక్టర్ వివరించారు. సందేహాల నివృత్తి అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి చట్టం సమగ్ర చట్టమన్నారు.. దీని పై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ధరణి చట్టంలో అప్పీల్ వ్యవస్థ లేదని.. కోర్ట్ లను ఆశ్రయించాల్సి వచ్చేదని.. కానీ భూ భారతి చట్టం లో ఉన్న అప్పీల్ వ్యవస్థ ద్వారా దాదాపు జిల్లా పరిధిలో నే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ధరణిలో ప్రతీ దరఖాస్తు కలెక్టర్ ల వద్దకే వచ్చేదని కానీ భూభారతి ద్వారా తహసీల్దార్, ఆర్డీఓ వద్దే సమస్య లకు పరిష్కారం దొరుకుతుందన్నారు. మే చివరి లోగ ప్రతీ గ్రామానికి రెవెన్యూ అధికారులు వచ్చి.. భూ సమస్య లపై ప్రజల నుండి దరఖాస్తు లను స్వీకరిస్తరన్నారు. స్వీకరణ అనంతరం విచారణ జరిపి.. భూ భారతి ద్వారా అట్టి సమస్య లను పరిష్కరిస్తారన్నారు. భూ భారతి చట్టం ద్వారా వారసత్వ భూముల విచారణ కి సంబందించి రిజిస్ట్రేషన్ డాక్యూమెంట్ లో ఆ భూమి వారికి ఎలా వచ్చిందో సంబంధిత వివరాలు, సర్వే మ్యాప్ పొందు పరచడం జరుగుతుందన్నారు. తద్వార భవిష్యత్ లో ఎలాంటి సమస్య లు రావన్నారు. పాస్ బుక్ లో కూడా మ్యాప్ ఉంటుందని దీని ద్వారా భవిష్యత్ లో ఆ భూమి ని కొనాలన్న అమ్మాలన్న చాలా సులభమన్నారు. త్వరలో.. గ్రామ పరిపాలన అధికారి గ్రామాలలో అందుబాటులో ఉంటారని... వారి ద్వారా ప్రతీ భూ సమస్య తమ దృష్టి కి వస్తాయన్నారు. ఆన్లైన్ లోనే కాకుండా అఫ్ లైన్ లో కూడా రెవెన్యూ రికార్డ్ లను భద్ర పరుస్తాన్నారు. తెల్ల కాగితం మీద భూమి కొని .. రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకున్న.. సాద బైనామా దరఖాస్తు లకు భూ భారతి ద్వారా ఉపశమనం కలుగుతుందన్నారు. వ్యవసాయేతర భూములకు ప్రాపర్టీ కార్డు ఇవ్వడం జరుగుతుందన్నారు దీని వల్ల వారు లోన్ పొందడం, మరెన్నో ప్రయోజనాలు చేకూరుతాయన్నారు. ఈ సదస్సులో ఆర్డీఓ గోపీరామ్, తహసీల్దార్ హుస్సేన్, రైతులు పాల్గొన్నారు


# సంక్షేమ పథకాలను సమర్ధవంతంగా అమలుపరచాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఏప్రిల్ 26 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం, భూభారతి చట్టం లను సమర్థవంతంగా అమలు పరచాలి అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శనివారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఎంపిక, రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన, భూభారతి చట్టం, జలసంచై జన్ భాగి దారి కార్యక్రమంలో భాగంగా ఇంకుడు గుంతలు మరియు పాము పౌండ్స్ నిర్మాణం మరియు త్రాగునీటి సమస్యల పరిష్కారం పై సంబంధిత అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల పరిశీలన వేగవంతం చేయాలన్నారు. ప్రతి నియోజకవర్గంలో **3500** ఇండ్లకు గాను ఇప్పటికే మొదటి విడతలో మండలానికి ఒక గ్రామపంచాయతీ ఎంపిక చేసి ఉన్నారని మిగిలిన గ్రామపంచాయతీలలో లబ్ధిదారుల అర్హుల జాబితా క్షేత్రస్థాయిలో పర్యటించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారులు తమ వద్దకు వచ్చిన జాబితాను సంబంధిత మండలాల ఎంపీడీవోలు లేదా మున్సిపల్ కమిషనర్ల కు అందజేసి వారు స్థానికంగా ఉన్న ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు మరియు పంచాయతీ సెక్రటరీల తో సమన్వయం పరచుకొని ఉన్న జాబితాలో పేదల్లో నిరుపేద వారిని గుర్తించి అర్హుల జాబితా రూపొందించాలన్నారు. జాబితాలో పేరు లేని ఎవరైనా నిరుపేదలు ఉంటే వారి పేర్లు కూడా జత పరిచి అర్హుల జాబితా తయారు చేసి స్థానిక శాసనసభ్యులు సహకారంతో జాబితా రూపొందించాలని అన్నారు. జిల్లావ్యాప్తంగా రాజీవ్ యువ వికాసం పథకంలో భాగంగా వచ్చిన దరఖాస్తులన్నీ త్వరితగతిన పరిశీలన చేపట్టి అర్హుల జాబితా రూపొందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వచ్చిన దరఖాస్తులను ఆయా కార్పొరేషన్ల వారీగా క్షేత్రస్థాయిలో బ్యాంకర్లతో కలిసి పరిశీలించి అర్హుల జాబితా రూపొందించాలని అన్నారు. రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తు చేసుకున్న వారికి వ్యవసాయ ఆధారిత యూనిట్లు స్థాపన చేసేలా అవగాహన కల్పించాలన్నారు. నాన్ డిఎస్ కారణాలను గుర్తించి వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పెండింగ్ భూ సమస్యల దరఖాస్తులను నివేదిక అందించాలని ఆదేశించారు. అదేవిధంగా రెవెన్యూ అధికారులు తమ పరిధిలో ఉన్నటువంటి రేషన్ కార్డ్ దరఖాస్తులు పరిశీలన మరియు ఎన్నికల దరఖాస్తుల పరిశీలన త్వరితగతిని పూర్తిచేయాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా త్రాగునీటి సమస్య ల పరిష్కారానికి కావలసిన అన్ని చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. పైప్ లైన్ లో లీకేజీ మరియు పంపుల మరమ్మత్తులు ప్రాతిపదిక మీద పూర్తిచేయాలని ఆదేశించారు. త్రాగునీటి సరఫరా లో ఇబ్బందులు ఉన్నచోట ట్యాంకర్లు తో ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు కలగకుండా సరఫరా చేయాలనే ఆదేశించారు. జిల్లాలో ఎక్కడ త్రాగునీటి సమస్య తలెత్తిన వెంటనే మిషన్ భగీరథ అధికారులు దృష్టికి తీసుకురావాలని వాటిని తక్షణమే వారు పరిష్కరించాలని ఆదేశించారు.

# అంగన్వాడి సెంటర్లలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



వరంగల్ జిల్లా, ఏప్రిల్ 26 (తీన్మార్ న్యూస్): జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా శనివారం నర్సంపేట మండలంలోని కమలాపురం, దాసరిపల్లి, ఖనాపురం మండలంలోని అంగన్వాడి సెంటర్ల ను ఆకస్మికంగా తనిఖీ చేయడమైనది. తనిఖీలో అంగన్వాడి సెంటర్లలో చేపట్టిన అభివృద్ధి పనులైన మరుగుదొడ్ల నిర్మాణం, మరమ్మత్తుల పనులను పరిశీలించారు. ఇందులో భాగంగా **15** అంగన్వాడీ సెంటర్లలో మరమత్తులు, **120** అంగన్వాడి సెంటర్లలో మరుగుదొడ్ల నిర్మాణం జరుగుతున్న పనులను పరిశీలించారు. అంగన్వాడి సెంటర్ల నిర్వహణ పరిశీలించి అంగన్వాడీ టీచర్లకు తగు సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్శనలో జడ్పీ సీఈఓ రాంరెడ్డి, నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, జిల్లా సంక్షేమ అధికారిబి రాజమణి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**



హనుమకొండ జిల్లా, ఏప్రిల్ 26 (తీన్మార్ న్యూస్): భూ సమస్యలు పరిష్కరించేందుకు భూభారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలోని జి ఎస్ ఆర్ ఫంక్షన్ హాలులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూభారతి చట్టంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. గ్రామాల కూడలిలలో ఆ గ్రామంలోని రైతుల భూముల విస్తీర్ణం వివరాలు తెలియజేసే విధంగా ఫ్లెక్సీని ఏర్పాటు చేస్తారని అన్నారు. భూభారతి చట్టం ద్వారా పారదర్శకంగా భూ సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ధరణి వచ్చిన తర్వాత కాస్తు కాలం తీసేయడంతో భూ సమస్యలు వచ్చాయని అన్నారు. రాష్ట్రంలో భూభారతి చట్టాన్ని నాలుగు మండలాల్లో పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టారని, ఈ చట్టంపై రైతులు ప్రజలకు అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అవగాహన సదస్సులలో రైతులు ప్రజలు సూచించిన అంశాలను కూడా క్రోడీకరించి చట్టంలో పొందుపరిచి మరింత పటిష్టంగా చేసేందుకు చర్యలు చేపడుతుందన్నారు. మే ఒకటవ తేదీ నుండి **18**వ తేదీ వరకు ప్రతి జిల్లాలోని ఒక మండలంలో పూర్తిస్థాయిలో మరొకసారి సర్వే జరుగుతుందని, హనుమకొండ జిల్లాలో నడికూడ మండలాన్ని ఎంపిక చేశారని తెలిపారు. ఇచ్చిన హామీలలో భాగంగా సన్న ధాన్యానికి **500** రూపాయల బోనస్ ను ప్రభుత్వం అందిస్తుందని, రైతులకు **2** లక్షల రూపాయల రుణమాఫీ చేసిందన్నారు. రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు, పెన్షన్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇది ప్రజా ప్రభుత్వమని, ప్రజల అభిప్రాయాలను ప్రభుత్వం గౌరవిస్తుందన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన చట్టం భూభారతి గురించి రైతులు, ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. అవగాహన సదస్సు హాజరైన రైతులు ప్రజలు తమ తమ గ్రామాల్లో భూభారతి చట్టంలోని అంశాలను తెలియజేస్తూ అవగాహన కల్పించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టం ద్వారా వివిధ రకాల భూ సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. అవగాహన సదస్సులో ముందుగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టంలోని మార్గదర్శకాలను ఫోర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శించగా ఆ వివరాలను పరకాల ఆర్డీఓ డాక్టర్ నారాయణ రైతులు ప్రజలకు చదివి వినిపించారు. భూభారతి చట్టానికి సంబంధించిన అంశాలను ముద్రించిన కరపత్రాలను రైతులకు ప్రజలకు పంపిణీ చేశారు. మండలంలోని వివిధ గ్రామాల రైతులు, ప్రజలు భూ సమస్యల గురించి ప్రస్తావించగా వాటికి భూభారత్ చట్టంలోని మార్గదర్శకాలు ద్వారా పరిష్కారానికి ఉన్న మార్గాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సునంద, స్థానిక తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డి, పీ ఏ సి ఎస్ చైర్మన్లు, డైరెక్టర్లు, అధికారులతో పాటు వివిధ గ్రామాలకు చెందిన రైతులు ప్రజలు పాల్గొన్నారు.






# దేశవ్యాప్తంగా 47 ప్రదేశాలలో జరిగిన 15వ రోజ్‌గార్ మేళా

మొదటి పేజీ తరువాయి




మారుతోందని మంత్రి హైలైట్ చేశారు. ఆర్థిక సాధికారతతో, నేడు మహిళలు తమకంటూ బలమైన మరియు సాధికారత కలిగిన గుర్తింపును ఏర్పరుచుకుంటున్నారని ఆమె పేర్కొన్నారు. రెండు కోట్ల మంది మహిళలను లక్షపతి దీదీలుగా మార్చడం మరియు మహిళలను సాంకేతికతతో అనుసంధానించడం అనే ప్రధానమంత్రి మోదీ లక్ష్యాన్ని కూడా మంత్రి హైలైట్ చేశారు. నమో డ్రోన్ దీదీ చొరవ కింద **15** వేలకు పైగా మహిళలకు డ్రోన్ టెక్నాలజీని సమకూర్చినట్లు ఆమె పేర్కొన్నారు. ఆకాశవాణి న్యూస్‌తో ప్రత్యేకంగా మాట్లాడుతూ, రోజ్‌గార్ మేళాలో నియమితులైన వారు ప్రధానమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. వారు తమ విధులను అంకితభావం మరియు నిజాయితీతో నిర్వర్తిస్తామని హామీ ఇచ్చారు. కేంద్ర పర్యాటక, పెట్రోలియం మరియు సహజ వాయువు శాఖ సహాయ మంత్రి సురేష్ గోపి శనివారం ప్రజా సేవలోకి ప్రవేశించే యువత దేశ పురోగతి మరియు అభివృద్ధికి అర్థవంతంగా సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ ఉదయం కేరళలోని కొచ్చిలో నిర్వహించిన రోజ్‌గార్ మేళాలో ఆయన ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం బలమైన, పారదర్శకమైన మరియు సమర్థవంతమైన వ్యవస్థను నిర్మించడానికి కట్టుబడి ఉందని, ఇందులో యువత కీలక పాత్ర పోషిస్తుందని సురేష్ గోపి అన్నారు. పరిశ్రమలు రూపాంతరం చెందుతూ, కొత్త సాంకేతికతలు ఉద్భవిస్తున్నందున, నిరంతర అభ్యాసం మరియు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల ద్వారా దేశ శ్రామిక శక్తిని సంబంధిత నైపుణ్యాలు మరియు జ్ఞానంతో శక్తివంతం చేయడం అత్యవసరం అని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వంలోని వివిధ కార్యాలయాలు మరియు విభాగాలకు నియమితులైన **169** మందికి మంత్రి నియామక ఉత్తర్వులను పంపిణీ చేశారు. తిరువనంతపురంలో జరిగిన రోజ్‌గార్ మేళా కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి కమలేష్ పాశ్వాన్ నియామక పత్రాలను పంపిణీ చేశారు. **176** మంది అభ్యర్థులలో ఎంపికైన **25** మందికి మంత్రి నియామక ఉత్తర్వులను అందజేశారు. తెలంగాణలో, హైదరాబాద్‌లోని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇండైరెక్ట్ టాక్సెస్ అండ్ కస్టమ్స్‌లో జరిగిన రోజ్‌గార్ మేళాలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బి. సంజయ్ కుమార్ యువతకు నియామక పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నరేంద్ర మోదీ ప్రభుత్వం ఉగ్రవాదాన్ని నిర్మూలించడానికి కట్టుబడి ఉందని, పాకిస్తాన్‌ను కుదిపేసే బలమైన చర్యలు తీసుకోవడానికి సిద్ధమవుతోందని అన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం కఠినమైన నిర్ణయాలు తీసుకోబోతోందని, యావత్ దేశం మద్దతుగా నిలబడాలని మంత్రి పిలుపునిచ్చారు. శనివారం జరిగిన కార్యక్రమంలో నియామక పత్రాలు అందుకున్న సుమారు **700** మంది అభ్యర్థులను అభినందిస్తూ, నిబద్ధతతో తమ విధులను నిర్వర్తించడం మరియు గుర్తింపు పొందడం వారి బాధ్యత అని ఆయన అన్నారు. కొత్త సాంకేతికతలు మరియు వారి పనిలో మార్పులతో తాజాగా ఉండాలని మరియు నేర్చుకుంటూ ఉండాలని ఆయన వారిని కోరారు. హోం శాఖ సహాయ మంత్రి నుండి నియామక పత్రాలు అందుకున్న అనేక మంది యువకులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. పహల్గామ్ లాంటి ఉగ్రవాద దాడులు జీవించే హక్కుకు విరుద్ధమని, వీటిని తీవ్రంగా ఖండించాల్సిన అవసరం ఉందని కేంద్ర పెట్రోలియం మరియు సహజ వాయువు మంత్రి హర్దీప్ సింగ్ పూరి అన్నారు. శనివారం మొహాలీలోని అమిటీ విశ్వవిద్యాలయంలో జరిగిన **15**వ రోజ్‌గార్ మేళాకు హాజరైన తర్వాత శ్రీ పూరి మీడియాతో మాట్లాడారు. ఉగ్రవాదాన్ని ప్రభుత్వ విధాన సాధనంగా ఉపయోగించే దేశం ఈ దాడికి పాల్పడిందని కేంద్ర మంత్రి అన్నారు. దానికి తగిన సమాధానం లభిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. ప్రభుత్వ రంగాలలో నియామకాల కోసం **25** మందికి నియామక లేఖలను మంత్రి పంపిణీ చేశారు. దేశంలోని యువతకు ఎక్కువ ఉపాధి అవకాశాలను కల్పించడానికి ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోందని ఆయన హామీ ఇచ్చారు. బీహార్‌లోని పాట్నాలోని అధివేషణ్ భవన్ ఆడిటోరియంలో జరిగిన రోజ్‌గార్ మేళాలో కేంద్ర వ్యవసాయ శాఖ సహాయ మంత్రి రామ్‌నాథ్ ఠాకూర్ కొత్తగా నియమితులైన అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేశారు. రైల్వే, SSB, AIIMS%, పోస్ట్స్ శాఖ, ESIC, FCI మరియు ఇతర కేంద్ర ప్రభుత్వ విభాగాలలో దాదాపు **250** మంది అభ్యర్థులు నియామక పత్రాలను పొందారు. కొత్తగా నియమితులైన వారందరికీ శ్రీ ఠాకూర్ అభినందనలు తెలిపారు మరియు కొత్త ఇన్నింగ్స్ ప్రారంభించబోయే వారందరూ వికసిత్ భారత్‌కు తోడ్పడతారని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనికతను అనుసరించాలని ఆయన కొత్త నియామకాలను కోరారు. మరోవైపు, బోధగయలోని ఐఐఎంలో నిర్వహించిన రోజ్‌గార్ మేళాలో కేంద్ర మంత్రి జితన్ రామ్ మాంఝీ కొత్తగా నియామకాలకు నియామక పత్రాలను అందజేశారు. తమిళనాడులో, కేంద్ర మంత్రులు దుర్గాదాస్ ఉయ్కే, డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ మరియు డాక్టర్ జువల్ ఓరం చెన్నై మరియు తిరుచ్చిలో జరిగిన రోజ్‌గార్ మేళా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. చెన్నైలోని జీఎస్టీ కార్యాలయంలో కేంద్ర గిరిజన వ్యవహారాల సహాయ మంత్రి దుర్గాదాస్ ఉయ్కే మాట్లాడుతూ, భారతదేశం అన్ని రంగాల్లో స్వావలంబన సాధించే దిశగా పయనిస్తోందని, ప్రధాని నరేంద్ర మోదీ కలను సాకారం చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. దేశ యువత జాతి నిర్మాణంలో చురుకైన భాగస్వాములుగా మారాలని, వారికి లభించిన అవకాశాలను ఉపయోగించుకోవాలని ఆయన అన్నారు. ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలో భారతదేశం డిజిటల్ టెక్నాలజీలో రాణించిందని, ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని ఆయన అన్నారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు సమాచార శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ, దేశంలోని యువత ఉద్యోగార్థుల నుండి ఉద్యోగ ప్రదాతగా తమ ఆలోచనను మార్చుకోవడం గురించి ఆలోచించాలని అన్నారు. దేశంలోని యువత ప్రభుత్వం కోసం పనిచేస్తూనే కలలు కని, ఒక వేదికను సృష్టించుకోవాలని, వారి ఆకాంక్షలను నెరవేర్చుకోవాలని ఆయన అన్నారు. భారతదేశం గొప్పతనంలో దూసుకుపోతోందని, అభివృద్ధి చెందుతున్న తయారీ పరిశ్రమలు కొత్త శిఖరాలను అధిరోహిస్తున్నాయని, డిజిటల్ ఆవిష్కరణలు అడ్డంకులను బద్దలు కొడుతున్నాయని ఆయన అన్నారు. దేశంలోని యువత ఈ క్షణాన్ని అందిపుచ్చుకుని ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి తమ సామర్థ్యం ఏమిటో ప్రపంచానికి చూపించాలని ఆయన అన్నారు. పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతాలోని నేషనల్ లైబ్రరీలోని భాషా భవన్‌లో ఆదాయపు పన్ను శాఖ రోజ్‌గర్ మేళాను నిర్వహించింది. కేంద్ర విద్యా శాఖ సహాయ మంత్రి డాక్టర్ సుకాంత మజుందార్ **25** మంది నియామక పత్రాలను అందజేశారు. యువత పోస్టల్, ఆదాయపు పన్ను, హోం మంత్రిత్వ శాఖ, రైల్వే మరియు కేంద్ర ప్రభుత్వంలోని ఇతర విభాగాలలో నియామకం పొందారు. డాక్టర్ మజుందార్ మీడియాతో మాట్లాడుతూ, **2022** అక్టోబర్ **22** నుండి రోజ్‌గర్ మేళా ప్రారంభమైనప్పటి నుండి, **8** లక్షల మంది యువత వివిధ ప్రభుత్వ సంస్థలలో నియమించబడ్డారని అన్నారు. ఈ వ్యవస్థలో అవినీతికి సంబంధించిన నివేదిక ఏదీ లేదని ఆయన అన్నారు.

శనివారం కోల్‌కతాలోని భాసా భవన్ ఆడిటోరియంలో **293** నియామక లేఖలు అందజేయబడ్డాయి. మరోవైపు హౌరాలోని బేలూరు మఠం వివేకానంద సభ గృహంలో **170** నియామక లేఖలు అందజేయబడ్డాయి. ఓడరేవుల షిప్పింగ్ మరియు జలమార్గాల శాఖ సహాయ మంత్రి శంతను ఠాకూర్ బేలూరు మఠంలో పాల్గొన్నారు.

# కేసీఆర్ ఏం మాట్లాడుతారోననే ఉత్సాహం కాంగ్రెస్ నాయకులకే ఎక్కువ



మొదటి పేజీ తరువాయి

ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా బీఆర్ఎస్, కేసీఆర్ వైపే చూస్తున్నారని చెప్పారు. శనివారం హన్మకొండ జిల్లా ఎల్కతుర్తిలో నేటి బీఆర్ఎస్ రజతోత్సవ సభాస్థలి వద్ద మీడియాతో మాట్లాడారు. ఈరోజు సభకు రాష్ట్రవ్యాప్తంగా అంచనాలకు మించిన జనం స్వచ్ఛందంగా తరలిరాబోతున్నారన్నారు. ఈ సభలో కేసీఆర్ ఏం మాట్లాడుతారో వినాలనే ఉత్సాహం, ఆతృత కాంగ్రెస్ నాయకులకే ఎక్కువగా ఉందన్నారు. రాష్ట్రంలో తిరిగి అధికారంలోకి వచ్చేది ముమ్మాటికి బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. ఉద్యమకారులు, కార్యకర్తలు, ప్రజలు, మహిళలు, రైతులు, విద్యార్థులు అందరూ నేడు జరగబోయే సభకు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిస్తున్నాం.

### శృతి లేని గతి లేని పాలన:

సమైక్య రాష్ట్రంలో కరువు కాటకాలకు నిలయంగా ఉన్న తెలంగాణ ప్రాంతాన్ని, ఆత్మహత్య తెలంగాణను అన్నపూర్ణగా మార్చిన కేసీఆర్ దేశానికి ఆదర్శంగా నిలిచారన్నారు. ఏడాదిన్నర కాలంలో పాలు, నీళ్ల తేడా ప్రజలకు తెలిసింది. కాంగ్రెస్ పాలనలో కొత్త పథకాలు లేవు, ఉన్న పథకాలు బంద్ అయ్యాయన్నారు. కాంగ్రెస్ శృతి లేని గతి లేని ప్రభుత్వమయిందని మేము సంపద పెంచి పేదలకు పంచితే కాంగ్రెస్ వచ్చాక అన్ని రకాల ఆదాయాలు తగ్గిపోయాయన్నారు. పాలన వైఫల్యం వల్ల నేడు రాష్ట్ర ప్రగతి కుంటు పడిందని విమర్శించారు. రేవంత్ రెడ్డివి మాటలు తప్ప చేతలు లేవని, దేవుళ్ళ మీద ఒట్లు పెట్టి రుణమాఫీ అమలు చేయలేదని విమర్శించారు. అసెంబ్లీలో మాట చెప్పి తప్పిన చరిత్ర రేవంత్ రెడ్డిదన్నారు. కృష్ణా నదిలో నీళ్లున్నా పంటలు ఎండ బెట్టిన చరిత్ర కాంగ్రెస్ దని ధ్వజమెత్తారు.

### కుట్ర చేసే అవకాశం:

నేటి సభకు అంచనాలకు మించిన జనం రాబోతున్నారుని ప్రభుత్వము, పోలీసులు కుట్ర చేసే అవకాశం ఉందన్నారు. అందరూ జాగ్రత్తలు పాటించాలి ఓపికతో, స్వీయ క్రమశిక్షణ, సమన్వయంతో ముందుకు వెళ్లాలన్నారు. ట్రాఫిక్ జామ్ చేసి సభకు అంతరాయం కలిగించే ప్రయత్నం ఈ ప్రభుత్వం చేస్తుందని వాలంటీర్లు సమన్వయంతో ఉండి అవసరం అయితే అందరం ట్రాఫిక్ జామ్ కాకుండా చూసుకోవాలన్నారు. ఏదేమైనా, ప్రపంచం తలకిందులైనా ప్రతి ఒక్కరూ సభకు చేరుకోవాల్సిందే కేసీఆర్ ప్రసంగం వినాల్సిందేనని మరోసారి మన ప్రభుత్వం రావాలని, కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని ప్రతిన భూనాలన్నారు.

# ముమ్మరంగా కొనసాగుతున్న ఆపరేషన్ కగార్

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 26 (తీన్మార్ న్యూస్): చరిత్రలోనే కనివిని ఎరుగని రీతిలో కర్రిగుట్టలే లక్ష్యంగా భద్రతా దళాలు చేపట్టిన ఆపరేషన్ కగార్ ముమ్మరంగా కొనసాగుతోంది. తెలంగాణ- ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని బీజాపూర్ జిల్లా ధర్మ తాళ్లగూడెం కర్రిగుట్టలు మావోయిస్ట్ మోస్ట్ వాంటెడ్ నేతలతో పాటు మావోయిస్టు సాయుధ విభాగమైన పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీకి చెందిన వేయ్యి మందికిపైగా సభ్యులు సంచరిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం భద్రతా దళాలకు అందింది. దీంతో అలర్ట్ అయిన వారు గత వారం రోజులుగా కర్రిగుట్ట ను టార్గెట్‌గా చేసుకుని దాదాపు **5,500** మందితో డీఆర్జీ బస్తర్ ఫైటర్ కోబ్రా, సీఆర్‌పీఎఫ్, ఎస్టీఎఫ్ సైనికులు భారీ కూంబింగ్ ఆపరేషన్‌లో పాల్గొంటున్నాయి. ముఖ్యంగా హెలికాప్టర్లు, అత్యాధునిక టెక్నాలజీ కలిగిన డ్రోన్లతో అడవిలో అణువణువు గాలిస్తున్నారు. ఈ క్రమంలోనే శనివారం జరిగిన ఎదురుకాల్పుల్లో సుమారు **38** మంది మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయినట్లుగా ప్రాథమికంగా తెలుస్తోంది. మృతుల సంఖ్య కూడా భారీగా పెరిగే అవకాశం ఉంది. కానీ, మావోయిస్టుల మృతిపై ఇప్పటి వరకు అధికారులు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.

# రీసెర్చ్ మెథడాలజీలో "రిపోర్ట్ రైటింగ్" ప్రాముఖ్యత

అన్ని సమస్యలకు మూల కారణం పేదరికమే

పేదరిక నిర్మూలనే లక్ష్యంగా సామాజిక శాస్త్ర పరిశోధనలు కొనసాగాలి

ప్రభుత్వ పాలన విశ్రాంత ఆచార్యులు ప్రొ. బలరాములు

హెచ్ఓడి ప్రొ.శ్రీనివాసరావు పెదమళ్ళ ఆధ్వర్యంలో 6వ రోజు కార్యక్రమం

చివరి రోజు విజయవంతమైన రీసెర్చ్ మెథడాలజీ కార్యక్రమం

హనుమకొండ కేయు, ఏప్రిల్ 26 (తీన్మార్ న్యూస్): శుక్రవారం రోజున కాకతీయ విశ్వవిద్యాలయం ప్రభుత్వపాలన మరియు మానవ వనరుల విభాగం ఆధ్వర్యంలో వారం రోజుల రీసెర్చ్ మెథడాలజీ కార్యక్రమం విభాగాధిపతి ప్రొఫెసర్ పెదమళ్ళ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో చివరి రోజు జరిగింది. ఈ కార్యక్రమంలో హాజరైన ప్రభుత్వ పాలన విశ్రాంత ఆచార్యులు ప్రొఫెసర్. చిన్నాల బలరాములు 'రిపోర్ట్ రైటింగ్%-% అనే అంశంపై మాట్లాడుతూ అన్ని సమస్యలకు మూల కారణం పేదరికమే అని ఈ పేదరికమే చుట్టే అన్నిరకాల సామాజిక సమస్యలు ముడిపడివున్నాయని సామజిక శాస్త్ర పరిశోధకులు క్షేత్రస్థాయిలో పరిశోధన చేసి పేదరిక మూలకారణాలను వెలికి తీసి వాటి సమస్యకు సానుకూల పరిష్కార మార్గాలను అన్వేషించాలని అందుకుగాను పరిశోధకుడు తమ పరిశోధన ఫలితాలను ఒక క్రమ పద్ధతిలో క్రోడీకరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కన్వీనర్ బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్ పర్సన్ డా. ఆకుతోట శ్రీనివాసులు, డా. చీకటి శ్రీను,డా.బుర్రి ఉమాశంకర్, డా. ఒడ్డేపల్లి మోహన్, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.








## పరిశోధకుల్లో జ్ఞానం పునాదికి ప్రొ.శ్రీనివాసరావు పెదమళ్ళ సంకల్పం

అనుభవజ్ఞులైన ఆచార్యులతో రీసెర్చ్ మెథడాలజీపై తరగతులు

విధేయులుగా కృతజ్ఞతలు తెలిపిన విభాగ పరిశోధకులు

రిటైర్ అయి ఎక్కడెక్కడో నివసిస్తున్న డిపార్ట్మెంట్ విశ్రాంత ఆచార్యులను మరియు డిపార్ట్మెంట్ లో ఉన్న సీనియర్ ఆచార్యులను పరిశోధకులకు పెద్ద అన్నలాగా మాకోసం ఒప్పించి, పరిశోధకుల్లో దృఢ సంకల్పానికి పునాదిని వేయడానికి, చేయబోయే మరియు చేస్తున్న పరిశోధనల్లో నాణ్యతల మెరుగు పరచడానికి సంకల్పించి వారి యొక్క పాఠ్యాంశాలలో పాటు లక్షలు పెట్టి కొన్నా దొరకని వారి అనుభవాల్ని మాకు అందించడానికి డిపార్ట్మెంట్ హెడ్ ప్రొ. శ్రీనివాస రావు పెదమళ్ళ ముందడుగు వేయడం పరిశోధకులకు ఎనలేని ధైర్యాన్ని, జ్ఞానాన్ని, పరిశోధనపై పట్టును అందించింది. వారికి పరిశోధకులు అందరూ విధేయులై కృతజ్ఞతలు తెలియచేయడం జరిగింది.

సోషల్ సైన్స్ రీసెర్చ్ చేస్తున్న విద్యార్థులందరికీ వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి ఒక తాటిపైకి తీసుకువచ్చి, మా పరిశోధక విద్యార్థులందరికీ రీసెర్చ్ కి సంబంధించిన ప్రాథమిక విషయ పరిజ్ఞానం కల్పించాలి అనే సత్సంకల్పంతో ఇంత మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన డీన్ ప్రొ. మనోహర్ కు కృతజ్ఞతలు.

రెండు దశబ్దాలుగా డిపార్ట్మెంట్ కి సేవలు అందిస్తూ, ప్రతీ విద్యార్థిని ప్రోత్సహిస్తూ ఈ కార్యక్రమం మొదలు నుండి చివరి వరకు ఎటువంటి అంతరాయం లేకుండా ఏర్పాట్లు చూసుకున్న మరియు మమ్ములను ఉత్తేజితులను చేసిన డా. చీకటి శ్రీనివాస్ కు ధన్యవాదములు.

పేరు పేరునా నమస్కరిస్తూ... మా పరిశోధక విద్యార్థులందరి తరపున ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. డిపార్ట్మెంట్ మీద ప్రేమతో, మాపై అభిమానంతో మీరు అందించిన ఈ (జీవిత) పాఠాలను మా పరిశోధనకు సోపానాలుగా మలచుకుని మీరు చూపిన బాటలో పక్షపాతం లేని, పరిపూర్ణమైన మరియు సమాజానికి ఉపయోగపడే పరిశోధన కొనసాగిస్తాం అని భవిష్యత్తులో కూడా మీ అందరి సహాయ సహకారాలను ఆశిస్తూ.. గురువులందరికీ శతదా సహస్రదా పాదాభివందనాలు తెలుపుకుంటున్నాం.

- రెడ్డి శేఖర్ రీసెర్చ్ స్కాలర్, కాకతీయ యూనివర్సిటీ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ అండ్ హ్యూమన్ రీసోర్స్ మానేజ్మెంట్ విభాగం

# అన్ని సమస్యలకు మూల కారణం పేదరికమే

## ప్రభుత్వ పాలన విశ్రాంత ఆచార్యులు ప్రొఫెసర్. సీహెచ్. బలరాములు

**రీసెర్చ్ మెథడాలజీ ఓరియెంటేషన్ క్లాస్‌లో భాగంగా "రిపోర్ట్ రైటింగ్" అంశంపై మాట్లాడుతూ "అన్ని సమస్యలకు మూల కారణం పేదరికమే" అనే వాదనను ఎలా సమర్థించవచ్చో తెలుసుకుందాం.**




మన రీసెర్చ్ మెథడాలజీ ఓరియెంటేషన్ క్లాస్‌లో, రిపోర్ట్ రైటింగ్ యొక్క ప్రాముఖ్యతను మరియు ఒక ముఖ్యమైన సామాజిక అంశాన్ని పరిశీలిద్దాం. మనం చేసే పరిశోధన సమాజంలోని సమస్యలను అర్థం చేసుకోవడానికి మరియు వాటికి పరిష్కారాలు కనుగొనడానికి ఒక శక్తివంతమైన సాధనం. ఈ నేపథ్యంలో అన్ని సమస్యలకు మూల కారణం పేదరికమే అనే దృక్పథంతో మనం ఒక రిపోర్ట్‌ను ఎలా రూపొందించవచ్చో చర్చిద్దాం. ఒక పరిశోధకుడిగా, మనం కేవలం కనిపించే సమస్యలను మాత్రమే కాకుండా, వాటి వెనుక ఉన్న అంతర్లీన కారణాలను కూడా విశ్లేషించవలసి ఉంటుంది. అనేక సామాజిక సమస్యలను పరిశీలిస్తే, వాటికి మూలమైన ఒక అంశం మనకు స్పష్టంగా కనిపిస్తుంది – పేదరికం. మన పరిశోధనా నివేదికలో ఈ వాదనను సమర్థించడానికి, మనం ఒక పద్ధతి ప్రకారం సమాచారాన్ని సేకరించి విశ్లేషించవలసి ఉంటుంది. ఇక్కడ కొన్ని పరిశోధనా విధానాలు మరియు అంశాలు ఉన్నాయి, వాటిని మనం పరిగణించవచ్చు.

**1. సమస్యల గుర్తింపు మరియు వర్గీకరణ:**

- ❖ మనం పరిశీలించాలనుకుంటున్న వివిధ సామాజిక సమస్యలను గుర్తించాలి.

ఉదాహరణకు: నేరం, విద్య లేకపోవడం, ఆరోగ్య సంరక్షణ అందుబాటులో లేకపోవడం, పోషకాహార లోపం, నిరుద్యోగం, బాల కార్మిక వ్యవస్థ మొదలైనవి.

- ❖ ఈ సమస్యలను పేదరికంతో ఎలా ముడిపడి ఉన్నాయో వర్గీకరించాలి. కొన్ని సమస్యలు పేదరికం యొక్క ప్రత్యక్ష ఫలితాలు కావచ్చు, మరికొన్ని పరోక్షంగా ప్రభావితం కావచ్చు.

**2. డేటా సేకరణ పద్ధతులు:**

- ❖ ప్రాథమిక డేటా (Primary Data): పేదరికంలో ఉన్న వ్యక్తులను ఇంటర్వ్యూ చేయడం, వారి జీవన పరిస్థితులను పరిశీలించడం, వారి అభిప్రాయాలను తెలుసుకోవడం వంటి పద్ధతుల ద్వారా సమాచారం సేకరించవచ్చు. ప్రశ్నావళిలు, ఫోకస్ గ్రూప్ డిస్కషన్స్ కూడా ఉపయోగపడతాయి.
- ❖ ద్వితీయ డేటా (Secondary Data): ప్రభుత్వ నివేదికలు, జనాభా లెక్కలు, ఆర్థిక సర్వేలు, NGOల నివేదికలు, పరిశోధనా పత్రాలు మరియు ఇతర సంబంధిత డేటాను సేకరించాలి. ఈ డేటా పేదరికం యొక్క వ్యాప్తిని మరియు దాని ప్రభావాలను అర్థం చేసుకోవడానికి సహాయపడుతుంది.

**3. డేటా విశ్లేషణ:**

- ❖ సేకరించిన డేటాను గుణాత్మకంగా (qualitatively) మరియు పరిమాణాత్మకంగా (quantitatively) విశ్లేషించాలి.
- ❖ వివిధ సామాజిక సమస్యలకు మరియు పేదరికానికి మధ్య ఉన్న సంబంధాన్ని గణాంకపరంగా చూపించడానికి ప్రయత్నించాలి. ఉదాహరణకు, పేదరికం ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో నేరాల రేటు ఎక్కువగా ఉందా? తక్కువ ఆదాయం ఉన్న కుటుంబాలలో పిల్లల విద్య ఎలా ఉంది? వంటి ప్రశ్నలకు సమాధానాలు కనుగొనాలి.
- ❖ గుణాత్మక డేటా ద్వారా, పేదరికం యొక్క వ్యక్తిగత మరియు సామాజిక ప్రభావాలను మరింత లోతుగా అర్థం చేసుకోవచ్చు.

**4. కారణ సంబంధాన్ని నిర్ధారించడం:**

- ❖ పేదరికం కేవలం ఇతర సమస్యలతో సహసంబంధం కలిగి ఉండటమే కాకుండా, వాటికి కారణం కూడా అని చూపించడానికి ప్రయత్నించాలి.
- ❖ మనం పరిశీలించే ప్రతి సమస్యకు, పేదరికం ఎలా ఒక ముఖ్యమైన కారణమో వివరించడానికి తగిన ఆధారాలు సేకరించాలి.
- ❖ ఉదాహరణకు, పేదరికం కారణంగానే చాలా మందికి నాణ్యమైన విద్య అందుబాటులో ఉండదు, దీనివలన నిరుద్యోగం పెరుగుతుంది.

**5. నివేదిక నిర్మాణం:**

- ❖ మన పరిశోధనా నివేదిక ఈ క్రింది విధంగా ఉండవచ్చు.
- ❖ పరిచయం: పరిశోధన యొక్క నేపథ్యం, లక్ష్యాలు మరియు "అన్ని సమస్యలకు మూల కారణం పేదరికమే" అనే ప్రధాన వాదనను స్పష్టంగా పేర్కొనాలి.
- ❖ సాహిత్య సమీక్ష: పేదరికం మరియు వివిధ సామాజిక సమస్యల మధ్య సంబంధాన్ని చర్చించే గత పరిశోధనలను సమీక్షించాలి.
- ❖ పరిశోధనా విధానం: ఉపయోగించిన డేటా సేకరణ మరియు విశ్లేషణ పద్ధతులను వివరించాలి.
- ❖ ఫలితాలు: సేకరించిన డేటా మరియు విశ్లేషణ యొక్క ఫలితాలను స్పష్టంగా మరియు క్రమబద్ధంగా ప్రస్తావించాలి. పట్టికలు, గ్రాఫ్‌లు మరియు ఇతర దృశ్యమాన సహాయకాలను ఉపయోగించవచ్చు.
- ❖ చర్చ: ఫలితాలను విశ్లేషించాలి మరియు పేదరికం ఎలా వివిధ సమస్యలకు కారణమవుతుందో వివరించాలి. మన ప్రధాన వాదనను సమర్థించే ఆధారాలను చర్చించాలి.
- ❖ **సిఫార్సులు:** పరిశోధన యొక్క ముఖ్యమైన అంశాలను సంగ్రహించాలి మరియు పేదరికాన్ని నిర్మూలించడానికి లేదా తగ్గించడానికి సాధ్యమయ్యే సిఫార్సులు చేయాలి.
- ❖ **ఉపయుక్త గ్రంథసూచి:** ఉపయోగించిన అన్ని మూలాలను జాబితా చేయాలి.
- ❖ విధంగా, ఒక పద్ధతి ప్రకారం పరిశోధన చేసి, డేటాను విశ్లేషించి, తగిన ఆధారాలతో మన వాదనను సమర్థిస్తూ ఒక సమగ్రమైన నివేదికను రూపొందించవచ్చు. "అన్ని సమస్యలకు మూల కారణం పేదరికమే" అనేది ఒక బలమైన వాదన కావచ్చు, కానీ దానిని సమర్థించడానికి మనం కఠినమైన పరిశోధన మరియు విశ్లేషణ చేయవలసి ఉంటుంది.

సామాజిక శాస్త్రాలలో పరిశోధన అంశం మీద ఆరు రోజుల పాటు అనుభవజ్ఞులైన, నిష్ణాతులైన ప్రొఫెసర్ల చేత మా పరిశోధన (Ph.D) విద్యార్థులకు తరగతులు నిర్వహించడం మా అదృష్టంగా భావిస్తున్నాం. మాకు నిర్వహించిన శిక్షణా తరగతులలో శాస్త్ర పరిశోధన అంశంతో పాటు సామాజిక అంశాలు, పరిశోధనా క్రమంలో వారి యొక్క వ్యక్తిగత అనుభవాలను వివరించి మాకు దిశా నిర్దేశనం చేసిన మా గురువులందరికీ మేము రుణపడి ఉంటాం.

### పరిశోధనలు చేసి పరిష్కార మార్గాలను అన్వేషించాలి

- రిటైర్డ్ ప్రొఫెసర్. యం. క్రిష్టయ్య

మొదటి రోజు రీసెర్చ్ మెథడాలజీ కార్యక్రమలో భాగంగా రిటైర్డ్ ప్రొ. క్రిష్టయ్య మాట్లాడుతూ సామాజిక శాస్త్ర పరిశోధనలో పరిశోధకులు సామాజిక సమస్యలపై పూర్తిస్థాయి అవగాహన పెంచుకొని క్షేత్రస్థాయిలో పరిశోధనలు చేసి వాటికి పరిష్కార మార్గాలను అన్వేషించాలని తెలియజేశారు.

### సామాజిక సమస్యలకు పరిష్కారాలను అన్వేషించాలి

- రిటైర్డ్ ప్రొఫెసర్ జి. శ్రీనివాస్ రెడ్డి

ఆచార్యులు ప్రొఫెసర్ జి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పరిశోధనలో వాస్తవికతను ప్రతిబింబించాలని, విద్యార్థులు శాస్త్రీయ అధ్యయనానికి పూనుకోవాలని, పరిశోధనలో వాస్తవికతను ప్రజల ముందు ఉంచాలని, సామాజిక సమస్యలకు సానుకూల పరిష్కార మార్గాలను అన్వేషించాలని సంబందించిన విషయ పరిజ్ఞానాన్ని తెలియపరిచారు.

### పరిశోధనలో టాపిక్ ఎంపిక కీలకం

- రిటైర్డ్ ప్రొ. జి. రామేశ్వరం

పరిశోధనలో పరిశోధకులు టాపిక్ ఎంపిక అనేది ఒక కీలకమైన దశ అని, ఇది ఒక ఇంటికి పునాది లాంటిదని, పునాది బలంగా ఉంటేనే ఇల్లు నిలబడుతుంది. అదేవిధంగా పరిశోధన అంశం సరైనదిగా, ఆసక్తికరమైనదిగా ఉంటేనే పరిశోధకుడు లోతుగా అధ్యయనం చేయడానికి, కొత్త విషయాలను కనుగొనడానికి ప్రేరణ పొందుతాడని అంతే కాక పరిశోధకులు తమ పరిశోధనల ద్వారా నిజానిజాలను వెలికి తీయాలని, సమాజంలో ఉన్న సమస్యలను గుర్తించి, వాటికి సానుకూలమైన పరిష్కార మార్గాలను అన్వేషించాలని అన్నారు. కేవలం సిద్ధాంతాలను వల్లె వేయడం కాకుండా, ఆ సిద్ధాంతాలను ఆచరణలో పెట్టి సమాజానికి ఉపయోగపడే ఫలితాలను అందించాలని ఈ అంశానికి సంబందించిన అన్ని కోణాల్లో వివరణాత్మ బోధనతో పరిశోధన టాపిక్ యొక్క ప్రముఖ్యతను తెలియచేశారు.

### వాస్తవ పరిస్థితుల్ని పరిశోధనలో వెల్లడించాలి

**రీసెర్చ్ లో సగటు అనేది ఒక నమూనా యొక్క సాధారణ విలువ**

**నిష్పక్షపాత పరిశోధన జరగాలి**

**ఆర్థిక శాస్త్ర రిటైర్డ్ ప్రొఫెసర్ ఏ. సదానందం**

తెలియని విషయాలను తెలుసుకోవడానికి దశలవారీ అధ్యయనం పరిశోధన అనేది ఒక నిర్దిష్ట సమస్యను లేదా ప్రశ్నను లోతుగా అర్థం చేసుకోవడానికి మరియు పరిష్కరించడానికి చేపట్టే ఒక క్రమబద్ధమైన ప్రక్రియ అని, తెలియని విషయాలను వెలికితీయడానికి ఇది ఒక శక్తివంతమైన సాధనం అని తెలుపుతూ పరిశోధన దశల గురించి చర్చించడం జరిగింది.

పరిశోధనలో ముఖ్యమైన దశలు:

సమస్యను గుర్తించడం మరియు నిర్వచించడం. నేపథ్య పరిశీలన. పరిశోధనా ప్రశ్నలు మరియు పరికల్పనలను రూపొందించడం. పరికల్పన. పరిశోధనా విధానాన్ని ఎంచుకోవడం. సమస్యను స్పష్టంగా నిర్వచించడం చాలా ముఖ్యం అని, అస్పష్టమైన సమస్యతో పరిశోధన ప్రారంభించడం గందరగోళానికి దారితీస్తుందని వివరించారు.

### పరిశోధన క్వాంటిటేటివ్ కన్నా క్వాలిటేటివ్ గానే ఉండాలి

**పరిశోధనకు అన్వేషించని అంశాలు అవసరం**

**ప్రభుత్వ పాలనా విశ్రాంత ఆచార్యులు ప్రొఫెసర్. వి.శోభ**

భారతదేశంలో సామాజిక శాస్త్ర పరిశోధనలో సమస్యలు, సవాళ్లు అనే అంశాన్ని పరిశీలిస్తే.. ప్రాచీన కాలంలో భారత దేశంలో నలంద, తక్షశిల లాంటి విశ్వ విద్యాలయాలలో నాటి నుంచి సామాజిక శాస్త్ర పరిశోధనలు జరుగుతున్నాయని, పరిశోధకులు సామాజిక రుగ్మతలపై సామాజిక సమస్యలపై పరిశోధన చేసి పరిష్కార మార్గాలను చూపాలని, దానికనుగుణంగా ప్రభుత్వాలు పరిశోధకులకు ఆర్థిక చేయూతను అందించాలని అన్నారు. సమాజంలోని సమస్యలను పరిష్కరించడానికి లేదా జీవితాలను మెరుగుపరచడానికి దోహదపడే పరిశోధన కేవలం సామాజిక అధ్యయనం, పరిశోధనల ద్వారానే జరుగుతుందని తెలిపారు. పరిశోధనల ద్వారా జ్ఞానాన్ని పొందడం కాకుండా, ఆ జ్ఞానాన్ని ఆచరణాత్మక ప్రయోజనాల కోసం ఉపయోగించడం, ప్రజల ఆరోగ్యం, విద్య, పర్యావరణం, ఆర్థిక వ్యవస్థ, సాంకేతికత మొదలైన వివిధ రంగాలలో సానుకూల మార్పులు తీసుకురాగలగాలని అన్నారు.

### సామాజిక శాస్త్ర పరిశోధనలో మూడు పద్ధతులు కీలకం

**పరిశీలన, ప్రశ్నావళి, ఇంటర్వ్యూ**

**ప్రభుత్వ పాలన విశ్రాంత ఆచార్యులు ప్రొ.పి. నరసింహారావు**

పరిశోధకులు క్షేత్రస్థాయి నుండి సమాచారం సేకరించేటప్పుడు ఉపయోగించే ముఖ్యమైన పద్ధతులైన పరిశీలన, ఇంటర్వ్యూ, మరియు ప్రశ్నావళి గురించి తెలియపరిచారు. ఈ మూడు పద్ధతులు సామాజిక శాస్త్ర పరిశోధనలో కీలకమైన పాత్ర పోషిస్తాయని, ఈ పద్ధతిలో పరిశోధకుడు ఒక నిర్దిష్ట సామాజిక సందర్భాన్ని లేదా సమూహాన్ని నేరుగా గమనించి, వారి ప్రవర్తనలు, పరస్పర చర్యలు మరియు సంఘటనలను నమోదు చేయాలని అన్నారు. పరిశీలన, ఇంటర్వ్యూ మరియు ప్రశ్నావళి ప్రతి ఒక్కటి దాని స్వంత బలాలు మరియు బలహీనతలను కలిగి ఉంటాయి. పరిశోధకుడు తన పరిశోధనా ప్రశ్నలు, లక్ష్యాలు మరియు అందుబాటులో ఉన్న వనరులను బట్టి ఏ పద్ధతి లేదా పద్ధతుల కలయికను ఉపయోగించాలో నిర్ణయించుకోవాలని తెలియచేశారు. కొన్నిసార్లు, ఒక పరిశోధనలో ఈ మూడు పద్ధతులను కూడా ఉపయోగించవచ్చు, దీనిని త్రిభుజాకార పద్ధతి అంటారు, ఇది డేటా యొక్క విశ్వసనీయత మరియు ప్రామాణికతను పెంచడానికి సహాయపడుతుందని పద్ధతుల గురించి పూస గుచ్చినట్లు తెలియచేయండం జరిగింది.

### రీసెర్చ్ మెథడాలజీలో "రిపోర్ట్ రైటింగ్" ప్రాముఖ్యత

**అన్ని సమస్యలకు మూల కారణం పేదరికమే**

**ప్రభుత్వ పాలన విశ్రాంత ఆచార్యులు ప్రొఫెసర్. సీహెచ్. బలరాములు**

రీసెర్చ్ మెథడాలజీ ఓరియెంటేషన్ క్లాస్‌లో భాగంగా "రిపోర్ట్ రైటింగ్" అంశంపై మాట్లాడుతూ "అన్ని సమస్యలకు మూల కారణం పేదరికమే" అనే వాదనను ఎలా సమర్థించవచ్చో తెలుసుకుందాం. మన రీసెర్చ్ మెథడాలజీ ఓరియెంటేషన్ క్లాస్‌లో, రిపోర్ట్ రైటింగ్ యొక్క ప్రాముఖ్యతను మరియు ఒక ముఖ్యమైన సామాజిక అంశాన్ని గురించి బోధించగా.. చేసే పరిశోధన సమాజంలోని సమస్యలను అర్థం చేసుకోవడానికి మరియు వాటికి పరిష్కారాలు కనుగొనడానికి ఒక శక్తివంతమైన సాధనంగా అవుతుందని, ఈ నేపథ్యంలో అన్ని సమస్యలకు మూల కారణం పేదరికమే అనే దృక్పథంతో మనం ఒక రిపోర్ట్‌ను ఎలా రూపొందించవచ్చో అనే అంశాలను వారి అనుభవాలతో కూడిన విషయాలతో రంగరించి తెలిపారు. ఒక పరిశోధకుడిగా, మనం కేవలం కనిపించే సమస్యలను మాత్రమే కాకుండా, వాటి వెనుక ఉన్న అంతర్లీన కారణాలను కూడా విశ్లేషించవలసి ఉంటుంది. అనేక సామాజిక సమస్యలను పరిశీలిస్తే, వాటికి మూలమైన ఒక అంశం మనకు స్పష్టంగా కనిపిస్తుంది పేదరికం, మన పరిశోధనా నివేదికలో ఈ వాదనను సమర్థించడానికి, మనం ఒక పద్ధతి ప్రకారం సమాచారాన్ని సేకరించి విశ్లేషించవలసి ఉంటుందని, ఇక్కడ కొన్ని పరిశోధనా విధానాలు మరియు అంశాలు ఉన్నాయి, వాటిని మనం పరిగణించవచ్చు, ఒక పద్ధతి ప్రకారం పరిశోధన చేసి, డేటాను విశ్లేషించి, తగిన ఆధారాలతో మన వాదనను సమర్థిస్తూ ఒక సమగ్రమైన నివేదికను రూపొందించాలని అన్నారు. అన్ని సమస్యలకు మూల కారణం పేదరికమే అనేది ఒక బలమైన వాదన కావచ్చు, కానీ దానిని సమర్థించడానికి మనం కఠినమైన పరిశోధన మరియు విశ్లేషణ చేయవలసి ఉంటుందని వివరించారు.

### పరిశోధనలో ముఖ్య భూమిక పోషించే డేటా కలెక్షన్

- డా. ఆకుతోట శ్రీనివాస్

పరిశోధనలో ముఖ్య భూమిక పోషించే డేటా కలెక్షన్ ఎలా చేయాలి, ఎటువంటి పద్ధతుల ద్వారా చేయాలి, ఆ పద్ధతుల వలన లాభ నష్టాలు వివరించి, ప్రస్తుత సామాజిక పరిస్థితుల ఉదాహరణలతో మార్గనిర్దేశనం చేయడం జరిగింది.

# ధోనీని బ్లేమ్ చేయొద్దు!

## సీఎస్కే జట్టు కూర్పుపై ధోనీకి సంబంధం లేదు

## మాజీ ప్లేయర్ సురేశ్ రైనా



2025 ఐపీఎల్ చెన్నై సూపర్ కింగ్స్ పేలవ ప్రదర్శనతో ప్లేఆఫ్స్ అవకాశాలను సంక్లిష్టం చేసుకుంది. తొమ్మిదింట్లో ఏడు ఓటములతో సీఎస్కే దాదాపు ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించింది. అయితే సీఎస్కే జట్టు కూర్పు, వేలంలో ఆటగాళ్ల కొనుగోలుపై ఆ టీమ్ మాజీ ప్లేయర్ సురేశ్ రైనా ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశాడు. మెగా వేలంలో సరైన ఆటగాళ్లను ఎంపిక చేసుకోవడంలో సీఎస్కే చురుగ్గా వ్యవహరించలేదని రైనా వ్యాఖ్యానించాడు. అయితే ధోనీ ఎప్పుడు కూడా వేలంలో పాల్గొనేవాడు కాదని గుర్తు చేశాడు.'కాశీ సర్‌కు అడ్మినిస్ట్రేషన్‌లో 30ఏళ్లకు అనుభవం ఉంది. క్రికెట్ వ్యవహారాలు, ఆటగాళ్లను ఎలా కొనుగోలు చేయాలి, గ్రూప్‌ను ఎలా నిర్వహించాలనే విషయాలపై రూపా మేడమ్‌కు పట్టు ఉంది. అయితే ఈసారి మాత్రం ఎంపిక సరైన విధంగా ఉన్నట్లు అనిపించలేదు. ఇదే అందరి అభిప్రాయం. ధోనీ ఉన్నా కూడా ఇలా ఎందుకు జరిగిందని కొందరు అడుగుతారు. నిజాయతీగా చెప్పాలంటే నేను ఎప్పుడు కూడా వేలంలో పాల్గొనలేదు. ఆ చర్చల్లో భాగం కాలేదు. ఎప్పుడైనా సరే నేను రిటైన్ చేసుకున్న ప్లేయర్ల గురించే మాట్లాడేవాడిని. ధోనీ కూడా తన నిర్ణయం చెప్పేవాడు. కానీ వేలంలో ఎప్పుడూ భాగం కాలేదు"కోర్ గ్రూప్‌లోని సభ్యులే వేలంలో పాల్గొంటారు. వేలానికి ధోనీ హాజరుకాడు. ఓ నలుగైదుగురు పేర్లను మాత్రమే సూచిస్తాడు. ఎవరిని రిటైన్ చేసుకోవాలో చెబుతాడు. 43 ఏళ్ల వయసులో అన్‌క్యాప్డ్ ప్లేయర్‌గా బరిలోకి దిగిన ధోనీ కష్టపడితే మిగిలిన పది మంది ఏం చేస్తున్నారు? అందులో కొందరికి రూ.18 కోట్లు, రూ.17 కోట్లు, రూ.12 కోట్లు దక్కాయి. మేనేజ్‌మెంట్ నమ్మి అవకాశం ఇచ్చినప్పుడు సద్వినియోగం చేసుకోవాలి. కానీ, పదే పదే అదే తప్పులతో ఫెయిల్ అవ్వడం చూస్తున్నాం' అని రైనా పేర్కొన్నాడు.అలాగే ధోనీ ఉన్నప్పటికీ మిగిలిన ఆటగాళ్లు రాణిస్తేనే గెలవడం సాధ్యమని పేర్కొన్నాడు. కాగా, ఈ సీజన్?లో చెన్నై ఇప్పటివరకు 9 మ్యాచ్?లు ఆడగా, కేవలం రెండే విజయాలు నమోదు చేసింది. 4 పాయింట్లతో పట్టికలో అట్టడుగు స్థానంలో కొనసాగుతోంది.

# పాకిస్థాన్‌తో క్రికెట్ రిలేషన్స్ అన్నీ తెంచుకోవాలి

## భారత జట్టు మాజీ సారథి సౌరభ్ గంగూలీ



పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్‌తో ఎలాంటి క్రికెట్ ఆడొద్దని భారత జట్టు మాజీ సారథి సౌరభ్ గంగూలీ అన్నాడు. పాకిస్థాన్‌తో అన్ని క్రికెట్ సంబంధాలను భారత్ తెంచుకోవాలని తేల్చి చెప్పాడు. ప్రతి సంవత్సరం ఇలాంటి ఘటనలు జరుగుతూనే ఉండటం తమాషా కాదన్న గంగూలీ, ఉగ్రవాదాన్ని ఏమాత్రం సహించకూడదని పేర్కొన్నాడు. ఈ అంశంలో భారత్ తప్పకుండా కఠిన చర్యలు తీసుకోవాలని వ్యాఖ్యానించాడు. ఇదిలా ఉండగా, పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్‌తో అన్ని సంబంధాలు తెంచుకుంటంది భారత్. క్రీడల్లోనూ అదే పంథా కొనసాగుతోంది. ఇటీవల బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకుంది. భవిష్యత్తులో ఎప్పుడూ పాకిస్థాన్‌తో ద్వైపాక్షిక సిరీసులను ఆడబోమని బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా స్పష్టంచేశారు.చివరగా 2008లో టీమ్?ఇండియా పాకిస్థాన్‌కు వెళ్లింది. చివరిసారిగా 2012-13లో భారత్ వేదికగా ఇరు జట్ల మధ్య ద్వైపాకిక్ష సిరీస్ జరిగింది. అప్పట్నుంచి కేవలం తటస్థ వేదికల్లోనే తలపడుతూ వస్తున్నాయి. ఇప్పుడు పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి అనంతరం పాకిస్థాన్‌తో క్రికెట్ ఆడొద్దనే డిమాండ్లు వస్తున్నాయి.కశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడిపై ప్రపంచవ్యాప్తంగా స్పందనలు వస్తున్నాయి. పాక్ క్రికెటర్ డానిష్ కనేరియా స్పందించి ఆ దేశ తీరును ఎండగట్టాడు. అయితే అతడు మినహా పాకిస్థాన్ క్రికెటర్లు ఎవరూ స్పందించలేదు. గత ఛాంపియన్స్ ట్రోఫీ సందర్భంగా మాత్రం భారత్‌పై అవాకులు చవాకులు పేల్చారు. టోర్నీనే బహిష్కరించాలంటూ పెద్ద మాటలు చెప్పారు. ఇప్పుడు మాత్రం కనీసం ఖండిస్తూ ఒక్క ప్రకటన కూడా చేయలేదు.



# మ్యాచ్ వర్షార్పణం..

## చెరొక పాయింట్ సమర్పయామి!

ఐపీఎల్ 2025లో వర్షం కారణంగా కేకేఆర్- పంజాబ్ కింగ్స్ జట్ల మధ్య జరగాల్సిన మ్యాచ్ ఫలితం రాకుండానే ముగిసింది. కోల్‌కతా వేదికగా ఈ మ్యాచ్ ప్రారంభమై తొలి ఇన్నింగ్స్ పూర్తయ్యాక.. వర్షం వచ్చింది. 202 రన్స్ ఛేజింగ్‌తో బరిలోకి దిగిన కేకేఆర్..1 ఓవర్ ముగిసే సరికి 7/0 వద్ద ఉ ం డగా.. ఎడతెరిపిలేని వర్షం కురిసింది. దీంతో మ్యాచ్ రద్దు అయింది. ఫలితంగా ఇరు జట్లకూ చెరో పాయింట్ కేటాయించారు.ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025లో కోల్‌కతా నైట్ రైడర్స్, పంజాబ్ కింగ్స్ జట్ల మధ్య జరగాల్సిన మ్యాచ్ వర్షం కారణంగా ఫలితం రాకుండానే ముగిసింది. పంజాబ్ కింగ్స్ బ్యాటింగ్ పూర్తయి.. కేకేఆర్ బ్యాటింగ్ ఒక ఓవర్ పూర్తయ్యాక వర్షం ప్రారంభమైంది. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా ఈ మ్యాచ్ జరిగింది. అయితే వర్షం తగ్గితే మ్యాచ్ రీస్టార్ట్ చేద్దామని.. అంపైర్లు గ్రౌండ్ సిబ్బంది తీవ్రంగా ప్రయత్నించారు. ఓ దశలో వర్షం తగ్గినట్లే కనిపించింది. దీంతో ఓవర్లలో కోత పడినా.. మ్యాచ్ మాత్రం జరుగుతుందని అంతా భావించారు. కానీ కాసేపటికే వరుణుడు మళ్లీ జోరందుకున్నాడు. ఈసారి మరింత ఎక్కువగా వర్షం కురవడంతో స్టేడియం చిత్తడిగా మారింది. దీంతో మ్యాచ్ నిర్వహించలేని పరిస్థితి ఏర్పడింది. దీంతో కటాఫ్ సమయానికంటే ముందే మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్లు అంపైర్లు ప్రకటించాల్సి వచ్చింది. రెండు జట్లకూ చెరో పాయింట్ చొప్పున కేటాయించారు. అంతక ముందు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న పంజాబ్ కింగ్స్.. నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 201 రన్స్ స్కోరు చేసింది. ఓపెనర్లు ప్రియాన్ష్ ఆర్యా (35 బంతుల్లో 69 రన్స్), ప్రభ్‌సిమ్రాన్ సింగ్ (49 బంతుల్లో 83 రన్స్) సత్తాచాటారు. శ్రేయస్ అయ్యర్ (16 బంతుల్లో 25 రన్స్ నాటౌట్), జోష్ ఇంగ్లిస్ (6 బంతుల్లో 11 రన్స్) ఫర్వాలేదనిపించారు. కోల్‌కతా నైట్ రైడర్స్ బౌలర్లలో వైభవ్ అరోరా 2 వికెట్లు, వరుణ్ చక్రవర్తి 1, ఆండ్రీ రసెల్ 1 వికెట్ తీశారు. ఆ తర్వాత 202 పరుగుల లక్ష్యంతో కేకేఆర్ బ్యాటింగ్ ప్రారంభించింది. ఒక ఓవర్ పూర్తయి.. కేకేఆర్ స్కోరు 7/0 వద్ద ఉండగా వర్షం మొదలైంది. ఆ తర్వాత మళ్లీ మ్యాచ్ జరగలేదు. ఈ ఫలితంతో రెండు జట్లకూ చెరో పాయింట్ దక్కింది. దీంతో పంజాబ్ కింగ్స్.. పాయింట్స్ టేబుల్‌లో తన స్థానాన్ని మెరుగుపర్చుకుంది. ముంబై ఇండియన్స్‌ను వెనక్కి నెట్టి ఆ జట్టు టాప్-4లోకి అడుగుపెట్టింది.

# వరుస ఓటములులతో సీఎస్‌కే ఓనర్ అత్యవసర సమావేశం!



ఐపీఎల్ 2025 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్(సీఎస్‌కే) పరాజయాల పరంపర కొనసాగుతోంది. ఇప్పటి వరకు 9 మ్యాచ్‌లు ఆడిన చెన్నై సూపర్ కింగ్స్ ఏడింటిలో ఓటమిపాలైంది. ఎన్నడూ లేని విధంగా సొంతగడ్డపై వరుసగా నాలుగు మ్యాచ్‌ల్లో ఓడింది. ఈ వరుస పరాజయాలపై సీఎస్‌కే ఓనర్ తీవ్ర ఆగ్రహంగా ఉన్నట్లు తెలుస్తోంది. టీమ్‌మేనేజ్‌మెంట్‌తో ఆయన అత్యవసర సమావేశం నిర్వహించేందుకు సిద్ధమయ్యారని ఆ జట్టు మాజీ క్రికెటర్ సురేశ్ రైనా తెలిపాడు. భారీ అంచనాలతో ఐపీఎల్ 2025 సీజన్ బరిలోకి దిగిన చెన్నై సూపర్ కింగ్స్.. తీవ్రంగా నిరాశపరిచింది. ఈ సీజన్ ప్రారంభానికి ముందు పేపర్‌పై చాలా బలంగా కనిపించిన సీఎస్‌కే ఆరో టైటిల్ గెలిచేలా కనిపించింది. అశ్విన్ తిరిగి రావడంతో పాటు కీలక ఆటగాళ్లను కొనుగోలు చేయడంతో సీఎస్‌కేకు తిరుగులేదని అంతా అనుకున్నారు. అందుకు తగ్గట్లుగానే తొలి మ్యాచ్‌లో పటిష్ట ముంబై ఇండియన్స్‌ను మట్టికరిపించింది. సీఎస్‌కే సునాయసంగా ప్లే ఆఫ్స్ చేరుతుందని భావించారు. కానీ ఆ అంచనాలను తలకిందులు చేస్తూ సీఎస్‌కే దారుణ ప్రదర్శన కనబర్చింది. పేలవ బ్యాటింగ్, బౌలింగ్, చెత్త ఫీల్డింగ్‌తో వరుస పరాజయాలను ఎదుర్కొంది. గాయం కారణంగా కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ జట్టుకు దూరం కాగా.. ధోనీ తిరిగి సారథ్య బాధ్యతలు చేపట్టాడు. ధోనీ సారథ్యంలోనైనా సీఎస్‌కే గెలుస్తుందని అంతా భావించారు. కానీ ఆ జట్టు ఫలితాల్లో ఎలాంటి మార్పులు జరగలేదు. ఎన్నడూ లేని విధంగా తుది జట్టులో పదే పదే మార్పులు చేసినా ఫలితం దక్కలేదు. బ్యాటింగ్ విభాగం వైఫల్యం సీఎస్‌కే విజయవకాశాలను దెబ్బతీసింది. జడేజా, సామ్ కరణ్‌లను అప్‌దీ ఆర్డర్ ఆడించినా ప్రయోజనం చేకూరలేదు.ధోనీ వచ్చే ఏడాది ఆడుతాడా? అనే ప్రశ్నలు కూడా తలెత్తుతున్నాయి. ధోనీ తర్వాత అతని స్థానాన్ని భర్తీ చేసే ఆటగాడు ఎవరనేది కూడా మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. సీఎస్‌కే ఇంకా 5 మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ప్రస్తుత పరిస్థితుల్లో ప్లే ఆఫ్స్ చేరడం కష్టం. ఈ క్రమంలోనే చెన్నై పరాజయాలకు గల కారణాలపై మేనేజ్‌మెంట్ ఫోకస్ పెట్టిందని సురేశ్ రైనా తెలిపాడు.ఈ పరాజయాలకు ధోనీని నిందించలేమని, అతను పరుగులు చేయకపోయినా.. కీపర్‌గా సత్తా చాటాడని చెప్పాడు. కెప్టెన్‌గానూ ఆకట్టుకుంటున్నాడని తెలిపాడు. వేలంలోనే సీఎస్‌కే సరైన ఆటగాళ్లను కొనుగోలు చేయలేదని అభిప్రాయపడ్డాడు. జట్టులోకి వచ్చిన ఆటగాళ్లు బాధ్యతాయుతంగా ఆడలేదన్నాడు. సీఎస్‌కే మేనేజ్‌మెంట్ సమావేశంలో ఈ అంశాలన్నీ చర్చకు వస్తాయని రైనా స్పష్టం చేశాడు.

# అభిషేక్ ఫీల్డింగ్ లో అదరగొడుతున్నాడు



ఐపీఎల్ 2025లో సన్‌రైజర్స్ హైదరబాద్ తరఫున ఆడుతోన్న అభిషేక్ శర్మ .. ఈ సారి చెప్పుకోదగ్గ ప్రద ర్శన ఇంకా చేయలేదు. ఇప్పటివరకు ఆడిన 9 మ్యాచుల్లో 26.67 సగటుతో, 180.45 స్ట్రైక్ రేటుతో 240 పరుగులు చేశాడు. అందులో ఓ సెంచరీ ఉంది. అయి తే సాధారణంగా అభిషేక్ శర్మ అనగానే టక్కున గుర్తొ చ్చేది.. విధ్వంసకర బ్యాటింగ్. కానీ ఈ సారి మాత్రం అతడు ఫీల్డింగ్ లో అదరగొడుతున్నాడు. తాజాగా చెన్నై చెపాక్ స్టేడియం వేదికగా జరిగిన 43వ మ్యాచులో ఈ ఆల్ రౌండర్.. తన మాస్టర్ క్లాస్ ఫీల్డింగ్ ప్రదర్శనతో మ్యాచ్ గమనాన్నే మార్చేశాడు. ఏకంగా నాలుగు కీలక క్యాచులు పట్టుకుని, సీఎస్కేను 19.5 ఓవర్లలోనే 154 పరుగులకు కట్టడి చేయడంలో కీలకం గా వ్యవహరించాడు. అతడి ప్రదర్శన కేవలం సీఎస్కేను కట్టడి చేయడమే కాదు.. తప్పక గెలవాల్సిన మ్యాచును పూర్తిగా ఎస్ఆర్‌హెచ్ కంట్రోల్ లోకి తీసుకొచ్చాడు.ఈ మ్యాచులో షేక్ రషీద్, శివమ్ దూబె, దీపక్ హుడా, ధోనీ క్యాచులను పట్టుకు న్నాడు అభిషేక్ శర్మ. స్లిప్, లాంగ్ ఆన్, పాయింట్, లాంగ్ ఆఫ్ పొజిషన్స్ లో నిలబడి ఈ క్యాచులను అం దుకున్నాడు. తద్వారా ఐపీఎల్ లో సీఎస్కేపై అత్యధిక క్యాచులు అందుకున్న ఫీల్డర్ గా నిలిచాడు. మొత్తంగా ఈ ఐపీఎల్ సీజన్ లో 22 క్యాచులు పట్టుకోగా.. అందులో నాలుగు క్యాచులు సీఎస్కేతో తాజాగా జరిగిన ఈ మ్యాచులోనే అందుకోవడం విశేషం. ఐపీఎల్ లో అతడి మొత్తంగా క్యాచింగ్ ఎఫీషియన్సీ 71 శాతంఉం డగా, ఈ సీజన్ లో మాత్రమే 71.4 శాతం ఉండటం గమ నార్హం. అంతకుముందు ఏబీ డివిలియర్స్ (దిల్లీ క్యాపిటల్స్, జొహన్నెబర్గ్ 2009), ఆర్పీ సింగ్ (డీసీహెచ్, చెన్నై, 2010), ఏంజెలో మ్యాథ్యూస్ (పీడబ్ల్యూఐ, చెన్నై 2012), రోహిత్ శర్మ (ముంబై ఇండియన్స్, బెంగళూ రు, 2012).. సీఎస్కేపై తలో మూడు క్యాచులు పట్టుకు న్నారు.సన్ రైజర్స్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్.. అభి షేక్ శర్మ క్యాచులు గురించి మాట్లాడుతూ.. "అతడు తన క్యాచుల తో మమ్మల్ని ఉత్తమ స్థానంలో ఉంచాడు. నిజంగా చె ప్పాలంటే, అవి ఎంతో ఒత్తిడి క్యాచులు. అతడు ఎంతో జాగ్రత్త గా వాటిని ఒడిసిపట్టుకున్నాడు." అని అన్నాడు.

# ఎలైట్ లిస్ట్‌లో రోహిత్, విరాట్ సరసన ధోనీ

చెన్నై సూపర్ కింగ్స్ స్టార్ బ్యాటర్ మహేంద్రసింగ్ ధోనీ మరో అరుదైన ఘతన సాధించాడు. ఇప్పటికే కెరీర్?లో అనేక రికార్డులు సృష్టించి ధోనీ తాజాగా మరో మైలురాయి అందుకున్నాడు. శుక్రవారం చెపాక్ వేదికగా సన్?రైజర్స్? హైదరాబాద్?తో జరుగుతున్న మ్యాచ్?లో బరిలోకి దిగిన మహీ ఎలైట్ లిస్ట్?లో తన పేరు లిఖించుకున్నాడు. ధోనీ తన కెరీర్?లో 400వ టీ20 మ్యాచ్ ఆడుతున్నాడు. సన్?రైజర్స్?తో పోరుతో ధోనీ టీ20ల్లో 400 మ్యాచ్?ల్లో బరిలో దిగిన ఘనత సాధించాడు. ఈ క్రమంలోనే పొట్టి ఫార్మాట్లో ఈ మైలురాయి అందుకున్న నాలుగో భారత బ్యాటర్?గా నిలిచాడు. ఈ లిస్ట్?లో టీమ్‌ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ అత్యధికంగా 456 మ్యాచ్?లతో టాప్?లో కొనసాగుతున్నాడు. కాగా, 2006లో సౌతాఫ్రికా మ్యాచ్?తో టీ20ల్లో అరంగేట్రం చేశాడు. ఆ తర్వాత ఏడాదే భారత్?కు టీ20 వరల్డ్?కప్ అందిచిన భారత తొలి కెప్టెన్?గా రికార్డు సృష్టించాడు. అంతేకాకుండా ఐపీఎల్?లో చెన్నైకు కెప్టెన్?గా వ్యవహరించిన ధోనీ ఐదుసార్లు (2010, 2011, 2018, 2021, 2023) ఛాంపియన్?గా నిలిపాడు. అంతర్జాతీయ టీ20ల్లో 98 మ్యాచ్?లు ఆడిన ధోనీ 1617 పరుగులు చేశారు. ఇక ఐపీఎల్? కెరీర్?లో 273 మ్యాచ్?లు పూర్తి చేసుకన్నాడు. ఇందులో 137.67 స్ట్రైక్ రేట్?తో 5383 పరుగులు చేశాడు. ఇందులో 24 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఇక మ్యాచ్ విషయానికొస్తే, సన్?రైజర్స్ 5 వికెట్ల తేడాతో నెగ్గింది. చెన్నై నిర్దేశించిన 155 పరుగుల టార్గెట్?ను ఎస్?ఆర్?హెచ్? 18.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఇషాన్ కిషన్ (44), కమిందు మెండీస్ (32), అనికేత్ వర్మ (19), నితీశ్ కెడ్డి (19) రాణించారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన చెన్నై 19.5 ఓవర్లలో 154 పరుగులకు ఆలౌటైంది. హర్షల్ పటేల్ 4 వికెట్లతో సత్తా చాటాడు. కమిన్స్, ఉనాద్కత్?తు చెరో 2, షమీ, మెండీస్ తలో 1 వికెట్ దక్కించుకున్నారు.

# శర్వానంద్‌తో మరోమారు అనుపమ

## సంపత్ నంది సినిమా కోసం కథ సిద్ధం

టాలీవుడ్ నటుడు శర్వానంద్ తన కెరీర్‌లో తొలి పాన్ ఇండియా చిత్రం చేయబోతున్న విషయం తెలిసిందే. సంపత్ నంది ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. 1960ల చివర్లో ఉత్తర తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దుల్లో జరిగిన కథ ఆధారంగా ఈ సినిమా రాబోతుంది. మరపురాని అనుభూతిని కలిగించే పీరియడ్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా రాబోతుందని మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. ఇప్పటికే మూవీ కోసం పూర్తిగా మేకోవర్ అయ్యాడు శర్వానంద్. మే మొదటివారం నుంచి షూటింగ్ శరవేగంగా ప్రారంభం కాబోతుండగా.. ఈ సినిమా కోసం హైదరాబాద్ సమీపంలో 15 ఎకరాల్లో ఓ భారీ సెట్‌ను సిద్ధం చేశారు. ఇదిలావుంటే ఈ మూవీలో కథానాయికకు సంబంధించి సాలిడ్ అప్‌డేట్ వచ్చింది. ఈ మూవీలో హీరోయిన్‌గా అనుపమ పరమేశ్వరన్ నటించబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా సోషల్ మీడియా వేదికగా పోస్ట్ పెట్టింది. గతంలో శర్వానంద్, అనుపమ కలిసి శతమానం భవతి అనే సినిమాలో నటించారు. దిల్ రాజ్ నిర్మాణంలో వచ్చిన ఈ చిత్రం సూపర్ హిట్‌గా నిలిచింది. ఇప్పుడు ఈ జోడి మళ్లీ జత కడుతుండడంతో భారీ అంచనాలున్నాయి. ఈ చిత్రానికి కెమెరా: సౌందర్ రాజన్.ఎస్, సంగీతం: భీమ్స్ సిసిరోలియో, సమర్పణ: లక్ష్మీ రాధామోహన్, నిర్మాణం: శ్రీసత్యసాయి ఆర్ట్స్.



# మమిత బైజు బంపర్ ఆఫర్

మలయాళం హీరోయిన్.. అందాల ముద్దుగుమ్మ మమిత బైజు గురించి పరిచయం అక్కర్లేదు. 'ప్రేమలు' సినిమా ద్వారా ఓవర్ నైట్ లో స్టార్ హీరోయిన్ గా మారిపోయింది. చూసేందుకు చాలా చాలా సింపుల్ గానే ఉన్నా, నటన విషయంలో మాత్రం టూ టాలెంటెడ్ హీరోయిన్ గా ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు సంపాదించుకుంది. ప్రజంట్ వరుస ఆఫర్లతో దూసుకుపోతున్న ఈ చిన్నదాని సంబంధించి, సోషల్ మీడియాలో ఇప్పుడు ఒక వార్త హాట్ టాపిక్ గా ట్రెండ్ అవుతుంది. మమిత బైజు సైలెంట్గా బడా పాన్ఇండియా స్టార్ హీరో సినిమాలో అవకాశం అందుకుందట.. ఇంతకి ఎంటా మూవీ అంటే.. ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో జూనియర్ ఎన్టీఆర్ ప్రాజెక్ట్ ఓకె అయిన విషయం తెలిసిందే. అయితే ఈ భారీ చిత్రంలో కీలక పాత్రలో నటించ బోతుందట మమిత. ఇదే న్యూస్ ఇప్పుడు బాగా ట్రెండ్ అవుతుంది. దీంతో ప్రశాంత్ నీల్ తారక్ ప్రాజెక్టులో మమితా బైజు నా..? ఇది నిజంగా వెరీ బిగ్ ఆఫర్ అంటున్నారు నందమూరి ఫ్యాన్స్. అంతే కాదు ఆమె ఎక్కడో నక్కతోక తొక్కినట్టే ఉంది అని మాట్లాడుకుంటున్నారు





# త్వరలోనే రాజాసాబ్ టీజర్ విడుదల

ప్రభాస్ నటిస్తున్న తాజా సినిమా రాజాసాబ్. షూటింగ్ స్టార్ట్ చేసి చాలాకాలం అవుతున్నా ఈ సినిమా ఇంకా అలానే సాగుతూ.. ఉంది. అదిరిపోయే పాటలు, ఫైట్స్, కామెడీ, డ్యాన్స్‌తో పాటు ముగ్గురు హీరోయిన్లతో రొమాన్స్ చేస్తున్నాడు డార్లింగ్. పైగా ఫస్ట్ హార్రర్ రొమాంటిక్ కామెడీ మూవీ రాజాసాబ్. ఇన్ని విశేషాలు ఉన్న ఈ సినిమా ఎందుకనో స్టార్ట్ అయిన దగ్గరునుండి రిలీజ్ వాయిదా పడుతూ వస్తోంది. ఇప్పటికే రివీల్ అయిన ఫస్ట్ లుక్ పోస్టర్స్, గ్లింప్స్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. వాస్తవానికి ఈ సినిమాను ఏప్రిల్ 10న రిలీజ్ చేస్తామని ప్రకటించారు. కానీ ఇప్పటికి ఈ సినిమా షూటింగ్ పెండింగ్ దశలోనే ఉంది. కానీ దర్శకుడు మారుతి మాత్రం సమ్మర్‌లో అదిరిపోయే ట్రీట్ ఇవ్వడానికి రెడీ అవుతున్నాడు. రీసెంట్‌గా మే నెల మిడ్‌లో అప్డేట్స్ ఇస్తామని హింట్ ఇచ్చాడు మారుతి. హై అలర్ట్ మే నెలలో హీట్ వేవ్స్ మరింత పెరగనున్నాయి అని ఒక టీజర్ ట్ చేశారు. దీంతో ఎలాంటి అప్డేట్ ఇవ్వబోతున్నాడా? అని ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు రెబల్ ఫ్యాన్స్. అయితే రాజాసాబ్ టీ-జర్ రిలీజ్‌కు మారుతీ ఎ÷-లాన్ చేస్తున్నట్టుగా సమాచారం. ప్రస్తుతం సాలిడ్ టీజర్ కట్ చేసే పనిలో ఉన్నట్టుగా తెలుస్తోంది. ఈ టీజర్‌కు సంబంధించిన గ్రాఫిక్స్ పనులు కూడా పూర్తయ్యాయని తెలుస్తోంది. ప్రస్తుతం విదేశాలలో ఉన్న ప్రభాస్ తిరిగి రాగానే తనతో డబ్బింగ్ పూర్తి చేసి టీజర్ విడుదల తేదీని రివీల్ చేస్తారని సమాచారం. అందాల భామలు నిధి అగర్వాల్, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటిస్తుండగా పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తోంది.

ఆషికా రంగనాథ్ కన్నడ సినిమాల్లో నటిస్తూ పాపులర్ అయ్యింది. ఆతర్వాత తెలుగు, తమిళ చిత్రాలలో కూడా కనిపిం చింది. ఆషికా ఫ్రీస్టైల్, బెల్లీ డ్యాన్స్, వెస్టన్ డ్యాన్స్లో శిక్షణ పొందింది. 2014లో క్లీన్ అండ్ క్లియర్ ఫ్రెష్ ఫేస్ బెంగుళూరు పోటీలో రన్నర్-అప్ గా నిలిచింది. 2023లో

# హాట్ హాట్ గా ఆషికా

నందమూరి కల్యాణ్ రామ్ సరసన అమిగోస్ చిత్రంతో తెలుగు తెరకు పరిచయమైంది. ఆ తర్వాత నాగార్జునతో నా సామిరంగలో నటించి తెలుగు ప్రేక్షకుల మనసు గెలుచుకుంది. ప్రస్తుతం తెలుగులో మెగాస్టార్ చిరంజీవి సరసన విశ్వంభర మూవీలో నటిస్తుంది.. ఈ మూవీ ప్రస్తుతం సెట్స్ మీద ఉంది. మేలో సినిమా రిలీజ్ అవుతుంది. సోషల్ మీడియాలో మోడ్రన్ లుక్ లో కనిపిస్తూ ఫ్యాన్ ఫాలోయింగ్ ను పెంచుకుంటుంది.. తాజాగా అదిరిపోయే స్టిల్స్ ఇచ్చింది. ప్రస్తుతం ఆ ఫోటోలు ట్రెండ్ అవుతున్నాయి.. ఆ ఫోటోలను చూసి ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు.. ఆ ఫోటోల పై ఓ లుక్ వేసుకోండి..

# బన్నీకి రౌడీబ్రాండ్ గిఫ్ట్‌లు

## థాంక్యూ మైడియర్ అంటూ అల్లు అర్జున్ రిప్లై



అల్లు అర్జున్, విజయ్ దేవరకొండల మధ్య మంచి బాండింగ్ ఉన్న సంగతి తెలిసిందే! ఫ్యాన్స్‌లో ఇద్దరికీ మంచి క్రేజ్ కూడా ఉంది. సమయం కుదిరిన ప్రతిసారీ ఒకరిపై ఒకరు అభిమానాన్ని చాటుకుంటూ ఉంటారు. తాజాగా అల్లు అర్జున్‌కు విజయ్ దేవరకొండ ఓ గిఫ్ట్ అందించారు. జయ్ దేవరకొండ రౌడీ బ్రాండ్ స్టోర్‌ను హైదరాబాద్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా బన్నీకి రౌడీ బ్రాండ్ డ్రెస్‌లను, పిల్లల కోసం కొన్ని బర్గర్‌లను పంపారు. దీనికి సంబంధించిన ఫొటోను పంచుకున్న బన్నీ 'మై స్వీట్ బ్రదర్.. ఎప్పుడూ నువ్వు సర్‌ప్రైజ్ చేస్తుంటావు. సో స్వీట్' అని ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో పోస్ట్ చేశారు. ఇంతకుముందు కూడా అల్ల్లు అర్జున్‌కు విజయ్ గిఫ్ట్‌లు పంపిన విషయం తెలిసిందే. 'పుష్ప 2' రిలీజ్ సందర్భంగా 'పుష్ప' పేరుతో ఉన్న టీ- షర్ట్‌లను పంపారు. వాటిని సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ.. 'నా స్వీట్ బ్రదర్.. నీ ప్రేమకు కృతజ్ఞతలు' అని బన్నీ పేర్కొన్నారు. 'లవ్ యూ అన్నా.. మన సంప్రదాయాలు కొనసాగుతాయని విజయ్ సమాధానం ఇచ్చారు. ప్రస్తుతం బన్నీ అట్లీ దర్శకత్వంలో ఓ భారీ సినిమా చేస్తున్నారు. ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. దీని తర్వాత త్రివిక్రమ్‌తో సినిమా ఉంది. విజయ్ దేవరకొండ 'కింగ్‌డమ్'లో నటిస్తున్నారు. గౌతమ్ తిన్ననూరి దర్శకుడు

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463